## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

وَاِنۡ اَحَدٌ مِّنَ الۡمُشۡرِكِيۡنَ اسۡتَجَارَكَ فَاَجِرۡهُ
حَتّٰى يَسۡمَعَ كَلٰمَ اللّٰهِ ثُمَّ اَبۡلِغۡهُ مَاۡمَنَهٗ ؕ ذٰلِكَ
بِاَنَّهُمۡ قَوۡمٌ لَّا يَعۡلَمُوۡنَ (سورۃ التوبہ:6)

అనువాదం: విగ్రహారాధులలో నుండి ఎవడేని నీకు శరణమడిగినచో అతడు అల్లాహ్ సందేశమును వినునట్లు అతనికి అభయము నిమ్ము, తరువాత అతనికి భద్రత గల స్థలమునకు చేర్చుము. అదొక అజ్ఞాన జాతి, కనుక ఈ సౌలభ్యము. ( తౌబహ్: 06)

بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ    نَحۡمَدُهٗ وَنُصَلِّىۡ عَلٰى رَسُوۡلِهِ الۡكَرِيۡمِ    وَعَلٰى عَبۡدِهِ الۡمَسِيۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَكُمُ اللّٰهُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّةٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly BADAR Qadian

సంపుటి: 9

సంచిక : 10

వార్షిక చందా 600/-రూ॥

www.akhbarbadrqadian.in

07 మార్చి 2024 క్రీ, శ. 07 అమాన్ 1403 హి, శ.

25 షహబాన్ 1445 హి,ఖ.


## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰهُمَّ اَيِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِكۡ لَنَا فِىۡ عُمُرِهٖ وَاَمۡرِهٖ

**ప్రసంగం చేయువారు తమలో ఒక ప్రత్యేక రకమైన సంస్కరణ సందర్భాన్ని పొందుతుంటారు. ఎందుకనగా అతడు చెప్పే మాటలను చివరికి ప్రజల ముందు అతడైన చేసి చూపించ వలసిన ఆవశ్యకత ఉంటుంది.**

## సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ మరియు మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఉపదేశాలు.

అనర్హులు, చెడ్డవారు సత్యము మరియు నిజాయితి, వివేకములతో కూడిన విషయాలను వినుటకు ఆసక్తిని చూపరు. ఎప్పుడైన వారి ముందు ఏదేని వివేకవంతమైన మరియు విజ్ఞానవంతమైసన విషయాన్ని ప్రస్తావించినచో వారు దానిపై శ్రద్ధ చూపకపోవడమే గాకుండా నిర్లక్ష్యముతో దానిని త్రోసి పుచ్చుతారు.

సత్యం పలుకువారు చాలా తక్కువ సంఖ్యలో ఉన్నారు అనడంలో ఎలాంటి సందేహం లేదు. కేవలం అల్లాహ్ తాలా ప్రీతి కొరకు సత్యం మాట్లాడునట్టి ప్రజలు చాలా తక్కువ సంఖ్యలో ఉన్నారు. ఒక విధముగా చెప్పదలచినచో వారు లేని వారితో సమానం. ప్రసంగీకులు ప్రజల మధ్యలో బహిరంగముగా ప్రసంగాలు చేస్తుంటారు. నిజానికి వారి అసలు ఉద్దేశం మరియు లక్ష్యము కేవలం ప్రజల నుండి కొంత మొత్తమును సేకరించడం, ప్రపంచాన్ని సమకూర్చుకోవడమై ఉంటుంది. ఈ ఉద్దేశం అతని మాటలలో మమేకమైనప్పుడు వాస్తవికత మరియు దైవత్వపు తత్వంలను అది అంధాకారంలోకి నెట్టివేస్తుంది. దైవ గ్రంథపు వాక్యములను వినడం ద్వార మనస్సు మేథస్సుకు లభించే మాధుర్యము, అభ్యుదయపు సువాసనలు మరియు ఆత్మను పరిమళింప జేయునట్టి పరిమళాలు అట్టి స్వార్థం మరియు ప్రాపంచికత అనే దుప్పట్లలో అణిగిమనిగి ఉండిపోతాయి. ఫలితముగా ఆ సమావేశంలోనే కూర్చున్న అధిక ప్రజలు మియాఁ సాహెబ్ ఈ మాటలన్ని కేవలం ముక్కలను సమకూర్చుకోవడం కోసమే మాట్లాడుతున్నాడు అని చర్చించుకోవడం జరుగుతుంది.

ప్రజలలో అధికులు "మంచిని ఆచరించుము, చెడును అడ్డుకొనుము'' అను ఆదేశాలను తమ జీవనాధారంగా మల్చుకున్నారనడంలో ఎలాంటి సంశయం లేదు. కాని ప్రతి ఒక్కరు అలా లేరు.

కొందరు పవిత్రమైన మనస్సును కల్గినవారు కూడ ఉన్నారు. వారు కేవలం అల్లాహ్ మరియు అతని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశాలను ప్రజల వరకు చేరవేయడం కోసం అనగా మంచిని ప్రోత్సహించుము, చెడును నివారించుము ను ఆచరింపజేయుటకే అవతరించినట్లుగా ఉంటారు. పైగా ఈ కార్యమును తమ విధిగా భావిస్తుంటారు. ఈ విధముగా అల్లాహ్ తాలా ప్రీతిని పొందాలని వారు ప్రయత్నిస్తుంటారు. ప్రసంగించడం అనే కార్యక్రమము చాలా గొప్ప ఉన్నతమైన బాధ్యత. నిజానికి ఆ బాధ్యత ప్రవక్తుత్వ వైభవాన్ని తనలో కల్గియుంటుంది. అందుకు నిబంధన దైవత్వంను పాటించడం.

ప్రసంగం చేయువారు తమలో ఒక ప్రత్యేక రకమైన సంస్కరణ సందర్భాన్ని పొందుతుంటారు. ఎందుకనగా అతడు చెప్పే మాటలను చివరికి ప్రజల ముందు అతడైన చేసి చూపించ వలసిన ఆవశ్యకత ఉంటుంది. **(మల్ఫూజాత్ సంపుటి 1, పేజి 505, ప్రచురణ 2018, ఖాదియాన్).**

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

(2518) హజ్రత్ అబూ జర్ ఘఫ్ఫారి రజియల్లాహు అన్హు ఇలా ఉల్లేఖించారు. నేను దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను " ఏ కార్యము అత్యంత గొప్పది?'' అని అడుగగా, అందుకు హుజూర్ (స) "అల్లాహ్‌ను విశ్వసించడం మరియు అతని మార్గంలో జిహాద్ చేయడం" అని తెలిపారు. మరల నేను " వ్యక్తులలో ఏ వ్యక్తికి బానిసత్వం నుండి మోక్షంను కల్గించుట ఉత్తమము?'' అని అడుగగా, హుజూర్ (స) " విలువలలో అందరి కంటే గొప్పవ్యక్తి, తమ యజమానులకు అతి ప్రియమైన వ్యక్తిని'' అని తెలిపారు. మరల నేను "ఒకవేళ నేను ఈ సత్కార్యమును చేయలేకున్నచో?'' అని అడుగగా, అందుకు హుజూర్ (స) " అలాగైనచో ఒక అప్రయోజకుడికి సహాయంను అందించి అతనిని ప్రయోజకుడిని చేయుము లేదా ఒక అనామకుడికి ఎలా ధనమును ఆర్జించాలో నేర్పించి, ఆర్జించి సహాయంను అందించుము " అని తెలిపారు. మరల నేను " ఒకవేళ ఇది కూడ చేయలేక పోయినచో " అని అడుగగా, అందుకు హుజూర్ (స) " అలాగైనచో ప్రజలకు నష్టాన్ని కల్గించు పనుల నుండి దూరముగా ఉండుము. ఎందుకనగా నీ కోసం నీవు చేస్తున్న ఈ పని కూడ ఒక సత్కార్యముగానే పరిగణించబడుతుంది.'' అని తెలిపారు. **(సహీ బుఖారి, కితాబుల్ అతఖ్, సంపుటి 4, ప్రచురణ 2008, ఖాదియాన్. )**

**షైతాన్ యొక్క అర్థంను అరబి భాష పరంగా చూసినచో సత్యం నుండి దూరం వెళ్ళునట్టి స్వభావికుడు లేదా చెడు చేస్తూ పోతు ఉండు స్వభావికుడు అని గలదు. అదే విధముగా ఇబ్లీస్ అనగా నిరాశకు గురి అయ్యే స్వభావికుడు అని అర్థం.**

సయ్యదినా హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ అన్హు అల్ హజ్ అధ్యాయపు 4 మరియు 5 వ సూక్తి

(وَمِنَ النَّاسِ مَنۡ يُّجَادِلُ فِى اللّٰهِ بِغَيۡرِ عِلۡمٍ وَّيَتَّبِعُ كُلَّ شَيۡطٰنٍ مَّرِيۡدٍ ۙ○ كُتِبَ عَلَيۡهِ اَنَّهٗ مَنۡ تَوَلَّاهُ فَاَنَّهٗ يُضِلُّهٗ وَيَهۡدِيۡهِ اِلٰى عَذَابِ السَّعِيۡرِ)

ని విశ్లేషిస్తూ ఇలా తెలిపారు.

ఎలాంటి స్పష్టమైన ఆధారం లేకుండా ఏ విషయంలో కూడ తగాద పడకూడదు. అలాంటప్పుడు ఒక వ్యక్తి అల్లాహ్ తాలా వ్యావహారంను గూర్చి మొండిగా వాదించడం మరియు ఒక దుష్ట షైతాన్ వెనకాల అనుసరించడం ఎంతటి దౌర్జన్యం అనబడుతుంది. వాస్తవానికి దైవనిర్ణయం ప్రకారం ఏ వ్యక్తి అయితే దుష్ట షైతాన్‌ను అనుసరిస్తాడో షైతాన్ అతనికి మిత్రుడు అయిపోతుంది. అతనిని మార్గ భ్రష్టుడిని చేస్తుంది. అతనికి నరకపు మార్గమును చూపుతుంది. ఈ సూక్తి ద్వారా తెలియునదేమనగా ఒక వ్యక్తి పదే పదే షైతాన్ చెప్పినట్లు విన్నచో వారి ఇరువురి మధ్యలో ఒక అనుబంధం ఏర్పడుతుంది. ఈ అనుబంధమే చివరికి వారిని నరకానికి తీసుకవెళ్ళుతుంది. మరొక చోట కూడ అల్లాహ్ తాలా ఈ విషయాన్ని ఇలా తెలిపాడు. **వ మన్ య్యకుని షైతాను లహు ఖరీబున్ ఫసాఅ ఖరీనన్** (నిసా: విభాగం 6) అనగా షైతాన్ ఎవరితోనైతే స్నేహం చేస్తుందో అతడు గుర్తుంచుకోవలసిన విషయం ఏమిటనగా అది చాలా పెద్ద చెడ్డ స్నేహం. ఒకవేళ ఇలాంటి పరిస్థితులలో కూడ మానవుడు తనను తాను సంస్కరించు కోవడం వైపు శ్రద్ధ చూపకున్నచో అతడు నెమ్మది నెమ్మదిగా ఇంకా చెడు కార్యముల వైపు అడుగులు వేయును. చివరికి అతడు ఏ స్థాయికి చేరు కుంటాడనగా, షైతాన్ కూడ అతనితో స్నేహం చేయదు. ఆ సమయంలో అది నాయకురాలు అవుతుంది. ఆపై అది తన బానిసత్వంలో అందరిని బంధిస్తుంది. ఏది ఏమైనప్పటికి విశ్వాసులు మాత్రం మార్గదర్శకత్వంపై ప్రయాణిస్తుంటారు. కాని వీరు మాత్రం ఎంతగా దిగజారిపోతారనగా షైతాన్ కూడ వారి వెనుక భాగంపై ప్రయాణం చేస్తుంది. ఆ తరువాత అది కోరుకున్న దిక్కులకు అతనిని తీసుకవెళ్ళు తుంది. ఇలాంటి వారిని గూర్చియే ఖుర్ఆన్ కరీం ఇలా పేర్కొన్నది. కొందరు మానవులను మేము వదిలి వేయడం వలన వారు షైతాన్ను పూజించడం ప్రారంభించారు. (మాయిదా: విభాగం 9) ఒక విధముగా చెప్పదలచినచో ఇది అత్యంత అవమానకరమైన స్థానం. అల్లాహ్ తాలా తనను ఆరాధించడం కోసం పుట్టించిన మానవుడు తన చెడు నడవడిక వలన షైతాన్‌ను అనుసరించడం మొదలు పెడుతాడు.

(8వపేజిలో చదువుము)

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

గత జుమా ప్రసంగపు చివరిలో చారిత్రక అంశాలు లేదా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి జీవిత చరిత్రను గూర్చిన అంశపు ప్రస్తావన కొనసాగుచుండెను. ఆ క్రమంలోనే ఫరాత్ బిన్ అయ్యాన్ ఇస్లాంను స్వీకరించు అంశం కూడ చర్చించబడుతుండెను.

ఖురైష్‌లకు చెందిన ఈ వ్యాపార బృంధంలో అబుసుఫ్యాన్ బిన్ హర్బ్ మరియు సఫ్వాన్ బిన్ ఉమయ్య వంటి గొప్ప నాయకులు కూడ ఉన్నారు. జైద్ రజి ఎంతో చురుకుగా, వేగంగా తమ కర్తవ్యాన్ని నిర్వహించారు. అనగా నజద్ మార్గంలోని ఖుర్దా ప్రాంతంలో ఉన్నటు వంటి ఇస్లాం శత్రువులను ముట్టడించారు. ఈ మెరుపు దాడి వలన భయాందోళనలకు గురి అయినా ఖురైష్‌ల వ్యాపార బృంధ సభ్యులు తమ సిరి సంపదలను వదులుకొని పారిపోయారు.

హజ్రత్ జాబిర్ రజియల్లాహ్ అన్‌హుమా ఇలా ఉల్లేఖించారు. కాఅబ్ బిన్ అష్రఫ్‌ను ఎవరు హత్య చేయుదురు?, అతడు అల్లాహ్ మరియు అతని ప్రవక్త (స)ను చాలా బాధించాడు అని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అడిగారు. అందుకు ముహమ్మద్ బిన్ ముసల్మా (రజి) నిలబడి ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ! నేను అతనిని హత్యచేయుటను మీరు ఇష్టపడుదురా? అని విన్నవించు కున్నాడు. అప్పుడు హుజూర్ (స) అవును! అని సమాధానం ఇచ్చారు.

కాఅబ్ కు వ్యతిరేకముగా వాగ్దానం భంగం, తిరుగుబాటు, యుద్ధాన్ని ప్రోత్సహించడం, అల్లరులు, అలజడులు సృష్టించడం, దుర్భాషలాడడం, హత్యచేయుటకు ప్రణాళికలు రచించడం వంటి ఆరోపణలు పూర్తి ఆధారాలతో లభించడం వలన ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాకు వచ్చిన తరువాత హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు మదీనా ప్రజల మధ్య జరిగినటు వంటి ఒప్పందం ప్రకారం వారు (స) మదీనా అధికారిక ప్రాంతానికి రాజుగా, నాయకులుగా ఉన్నందున హుజూర్ (స) కాఅబ్ బిన్ అష్రఫ్ తన చేష్టల వలన మరణశిక్షకు అర్హుడు అని తీర్పునిచ్చారు.

ఆ తరువాత యూదులు కాఅబ్ బిన్ అష్రఫ్ యొక్క హత్యను గూర్చి మరెప్పుడైన చర్చించినట్లు, అందుకు ముసల్మానులను దోషులుగా పేర్కొన్నట్లు చరిత్రలో ప్రస్తావించబడలేదు. ఎందుకనగా వారి హృదయాలు కూడ కాఅబ్ చేసిన తప్పులను అంగీకరించాయి, కావున అతడు ఆ శిక్షకు అర్హుడే అని భావించారు.

హజ్రత్ హఫ్సా రజి గారి భర్త బదర్ యుద్ధంలో పాల్గొన్నారు. యుద్ధం నుండి తిరిగి వస్తున్న తరుణంలో అనారోగ్యమునకు గురై మృతి చెందారు. ఆ తరువాత ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ హఫ్సా రజిను వివాహం చేసుకున్నారు.

ఆ మధ్యకాలంలోనే హజ్రత్ ఇమాం హసన్ రజి జన్మించారు. హజ్రత్ అలీ బిన్ అబూ తాలిబ్ రజికు హిజ్రి 3వ సంవత్సరం మధ్య రమజాన్ మాసంలో హజ్రత్ ఇమాం హసన్ రజి జన్మించారు.

నేను గత కొన్ని జుమా ప్రసంగాల నుండి ఫలస్తీనీయుల కోసం దుఆ చేయమని తెల్పుచున్నాను. నేడు కూడ దుఆల వైపు పిలుపునిస్తున్నాను. దుఆలను కొనసాగించండి. ........ అల్లాహ్ తాలా ఈ ముస్లిం దేశాలకు వివేకాన్ని ప్రసాదించుగాకా!.

ప్రపంచం తన వినాశన సమీపంనకు చేరుకున్నట్లుగా కనిపిస్తుంది. ఈ వినాశనం తరువాత ప్రాణాలతో ఉన్నవారికి అల్లాహ్ తాలా వివేకాన్ని ప్రసాదించు గాకా!. వారు అల్లాహ్ తాలా వైపు మ్రొగ్గును చూపుదురు గాకా!, అతని వైపు పరుగెత్తు కుంటూ వచ్చునట్లు చేయుగాకా!, మొత్తానికి ఈ విషయంలో మనం చాలా శ్రద్ధతో దుఆలు చేయాలి. అల్లాహ్ తాలా ప్రపంచాన్ని కరుణించుగాకా!.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 17 నవంబర్ 2023 ( 17 నబువ్వత్ 1402) మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్ టెలిఫోర్డ్, యు.కే లో ప్రసంగించిన జుమా ప్రసంగం.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِينَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّينِ ۔

إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِينُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيمَ ۔

صِرَاطَ الَّذِينَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوبِ عَلَيْهِمْ وَلَا الضَّالِّينَ ۔

గత జుమా ప్రసంగపు చివరిలో చారిత్రక అంశాలు లేదా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి జీవిత చరిత్రను గూర్చిన అంశపు ప్రస్తావన కొనసాగుచుండెను. ఆ క్రమంలోనే ఫరాత్ బిన్ అయ్యాన్ ఇస్లాంను స్వీకరించు అంశం కూడ చర్చించబడుతుండెను. అతడు ఇస్లాంను స్వీకరించిన అంశంపు వివరాలు ఈ విధముగా ఉన్నాయి. గత జుమా ప్రసంగంలో తెల్పినట్లుగా ఇతడు పట్టుబడిన ఖైదీలలో ఉన్నాడు. బదర్ యుద్ధం రోజున కూడ ఇతడు గాయపడ్డాడు. అతడు ఖైదీ చేయబడిన తరువాత ఏదో విధముగా తప్పించుకోని పారిపోయాడు. కాని మరల అతడు ముసల్మానుల చేతికి చిక్కినాడు. హజ్రత్ అబూబకర్ రజి అతనిని చూడడంతోనే ఇలా అన్నారు. ఇప్పటికైన నీవు నీ వ్యవహారశైలిని మార్చుకోవా?. అందుకు ఫరాత్ ఒకవేళ నేను ఈ సారి ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నుండి తప్పించుకున్నచో జీవితంలో ఎన్నడు కూడ నేను మీకు దొరకను అని అన్నాడు. అప్పుడు హజ్రత్ అబూబకర్ రజి అలాగైనచో మరి ఇస్లాంను స్వీకరించవచ్చును కదా!, ఒకవేళ నీవు తిరిగి వెళ్ళిపోవాలని అనుకున్నచో ఇస్లాంను స్వీకరించుము ఇంతకు మించిన మరొక మార్గం లేదు అని అన్నారు. మొత్తానికి ఫరాత్ బిన్ హయ్యాన్ హజ్రత్ అబూబకర్ రజి సూచనలను విన్న తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి వెళ్ళసాగాడు. అలా వెళ్ళుతున్న సందర్భంలో అతడు తన అన్సారి (మదీనా ముస్లిం) మిత్రునితో నేను ముసల్మానుడిని అయ్యాను అని అన్నాడు. అందుకు ఆ అన్సారి అనుచరుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకొని అతడు ఇస్లాంను స్వీకరించిన విషయాన్ని విన్నవించుకున్నాడు. అందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం అతని వ్యవహారం అల్లాహ్‌కు అప్పగిస్తూ ఇలా అన్నారు. **ఇన్న మిన్‌కుం రిజాలన్ నకిలుహుం ఇలా ఈమానిహిం** అనగా నిస్సందేహముగా మీలో కొందరు వ్యక్తులు ఉన్నారు. మేము వారిని వారి విశ్వాసానికే వదిలివేస్తాము. ఒకవేళ అతడు నేను ఇస్లాంను స్వీకరించాను అని ప్రకటించుకున్నచో మంచిది. ఈ వ్యవహారం అతనికి మరియు అల్లాహ్‌కు చెందినది. మొత్తానికి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అతని ఈ ప్రకటన వలన అతనిని వదిలివేశారు. **(దాయిరే మాఅరుఫ్ సీరత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సంపుటి 6, పేజి 398, మక్తబ దారుల్ మాఅరూఫ్ లాహెూర్)(అల్ అసాబ సంపుటి 5, పేజి 273, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1995)**

వివరాలలోకి వెళ్ళినచో మరొక కథనం ఇలా గలదు. హజ్రత్ జైద్ బిన్ హారిసా రజి నాయకత్వంలో హిజ్రి 3వ సంవత్సరం, జమాదిఉస్సానిలో ఒక యుద్ధం కోసం ఖుర్దా అనే ప్రాంతం వైపు పంపించడం జరిగింది. సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స)లో ఈ ఘటనను గూర్చి హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి గారు ఇలా పేర్కొన్నారు. బనూ సులైమ్ మరియు బనూ ఘత్ఫాన్‌ల దాడుల నుండి కొంత విరామం లభించినది అని ఆలోచించు చుండగా ముసల్మానులకు మరొక ఆపద ఎదురుపడగా దానిని ఎదుర్కొవడం కోసం ముసల్మానులు తమ స్వప్రాంతం నుండి బయటికి వెళ్ళవలసి వచ్చింది. ఇప్పటి వరకు ఖురైష్‌లు తమ దక్షిణ వ్యాపార కేంద్రమైన సిరియా కోసం సాధారణముగా హిజాజ్ యొక్క సముద్రపు అంచు నుండి భయలుదేరేవారు. కాని వారు ఇప్పుడు ఆ మార్గంను వదిలి వేశారు. ఎందుకనగా ఆ మార్గంలో ఉన్నటు వంటి తెగలవారు ముసల్మానులతో సన్నిహిత ఒప్పందం చేసుకున్నారు. కావున ఖురైష్‌లకు దుష్కార్యములు చేయుటకు అవకాశం లేకుండెను. పైగా ఇలాంటి పరిస్థితులలో అట్టి సముద్రపు మార్గం నుండి ప్రయాణించడంను తమ కోసం ఆపదగా భావించుకునేవారు. కేవలం ఈ ఒక్క కారణమే కాకుండా వారు పాల్పడే దుష్కార్యముల వలన వారికే ముసల్మానులు అంటే భయం కలుగసాగింది. ఆ మార్గంలో ఉన్న తెగలవారు ముసల్మానులతో ఒప్పందం చేసుకున్నందున ఇకపై తమ ఆటలు సాగవని, ముసల్మానులకు ఎలాంటి నష్టాన్ని చేకూర్చలేమని స్వయముగా ఖురైష్‌లే భావించేవారు. అందుకే వారు ఆ మార్గాన్ని వీడి నజద్‌కు చెందిన మార్గంను ఎంచుకున్నారు. ఆ మార్గం ఇరాక్ నుండి వెళ్ళుతుంది. ఆ మార్గంనకు చుట్టు ప్రక్కల ఖురైష్‌ల మిత్రపక్షానికి చెందిన తెగలవారు మరియు ముసల్మానుల రక్తం కళ్ళచూడాలనే ఆవేశం గల ప్రజలు ఉన్నారు. మొదటి మార్గంలో ఉన్నటు వంటి తెగలవారు ముసల్మానులతో ఒప్పందం కుదుర్చుకున్నారు. కాని ప్రస్తుతం ఖురైష్‌లు ఎంచుకున్న మార్గంలో వారి మిత్రపక్షకులు ఉన్నారు. అక్కడి వారు మరియు తెగలవారు ముసల్మానుల రక్తం కళ్ళ చూడాలనే ఆవేశంతో ఉన్నారు. వారిలో సులైమ్ మరియు ఘత్ఫాన్ తెగలకు చెందిన వారు కూడ ఉన్నారు. కావున జమాదిఉల్ ఆఖిర్ మాసంలో ఖురైష్‌లకు చెందిన ఒక వ్యాపార బృంధం నజద్ మార్గం నుండి వెళ్ళుచున్నది అనే సమాచారం ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు అందినది. ఇక్కడ తెలియు వాస్తవమేమనగా ఖురైష్‌లకు చెందిన వ్యాపార బృంధం సముద్రపు అంచు నుండి వెళ్ళినచో ముసల్మానులకు ఆపదను సృష్టించునని భావించినచో ఇప్పుడు వారు ఎంచుకున్న నజద్ మార్గం మొదటి ఆపద కంటే ఇంకా భయంకరమైన ఆపదను సృష్టించునదిగా కనిపించుచున్నది. ఎందుకనగా సముద్రపు అంచున గల మార్గంనకు భిన్నముగా చూసినచో నజద్ మార్గంలో ఖురైష్‌ల మిత్రపక్షపు తెగలవారు ఉన్నారు. వారు కూడ ఖురైష్‌ల వలే ముసల్మానుల రక్తాన్ని త్రాగుటకు కుతూహం చెందుచున్నారు. కావున వారితో కలిసి ఖురైష్‌లు చాలా సులువుగా రహస్యముగా మదీనాపై దాడి చేయవచ్చును. లేదా మరేదైన దుష్కార్యమునకు పాల్పడవచ్చును. కావున ఖురైష్‌లను బలహీన పర్చుటకు మరియు వారిని, వారి మిత్రపక్షాల వారిని శాంతియుత ఒప్పందం చేసుకునేలా ఒత్తిడి తెచ్చుటకు ఆ మార్గంలో వారిని అడ్డుకోవడం చాలా ముఖ్యం. అందువలనే ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు సమాచారం తెలియగానే తమ స్వతంత్ర బానిస అయినా జైద్ బిన్ హారిసా రజి నాయకత్వంలో తమ అనుచరుల సైనిక బృంధాన్ని పంపించారు.

ఖురైష్‌లకు చెందిన ఈ వ్యాపార బృంధంలో అబూసుఫ్యాన్ బిన్ హర్బ్ మరియు సఫ్వాన్ బిన్ ఉమయ్య వంటి గొప్ప నాయకులు కూడ ఉన్నారు. జైద్ రజి ఎంతో చురుకుగా, వేగంగా తమ కర్తవ్యాన్ని నిర్వహించారు. అనగా నజద్ మార్గంలోని ఖుర్దా ప్రాంతంలో ఉన్నటు వంటి ఇస్లాం శత్రువులను ముట్టడించారు. ఈ మెరుపు దాడి వలన భయాందోళనలకు గురి అయినా ఖురైష్‌ల వ్యాపార బృంధ సభ్యులు తమ సిరి సంపదలను వదులుకొని పారిపోయారు. జైద్ బిన్ హారిసా రజి మరియు వారి మిత్రులు అతి పెద్ద యుద్ధ సంపదతో విజయవంతముగా మదీనాకు తిరిగి వచ్చారు.

కొంత మంది చరిత్రకారులు ఈ విధముగా వ్రాసారు. ఖురైష్‌లకు చెందిన ఈ వ్యాపార బృంధానికి ఫరాత్ అనే పేరు గల వ్యక్తి మార్గదర్శకుడిగా కొనసాగాడు. అతడు ముసల్మానుల చేతిలో బంధిగావించబడి, ఆ తరువాత ఇస్లాంను స్వీకరించాడు. ఫలితముగా విడుదలైనాడు. మరికొన్ని కథనాలను చూసినచో అతడు ముసల్మానులకు వ్యతిరేకముగా ఖురైష్‌ల గూడచారిగా పని చేసేవాడు. కాని తరువాత ఇస్లాంను స్వీకరించి, ప్రస్థానం చేసి మదీనాకు చేరుకున్నాడు. **(సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స), రచయిత హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఎం.ఏ పేజి 465-466)**

ఆ రోజులలో చోటు చేసుకున్న మరొక ఘటన కాఅబ్ బిన్ అష్రఫ్ హత్యోందాంతం.

కాఅబ్ బిన్ అష్రఫ్ మదీనాకు చెందిన నాయకులలో ఒకడు. ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చేపట్టిన ఒప్పంద కార్యక్రమములో ఇతడు కూడ పాల్గొన్నాడు. కాని ఒప్పందం చేసుకున్నకూడ అతడు అల్లరులను సృష్టించుటకు చాలా ప్రయత్నించాడు. అందువలన ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అతనిని హతమార్చమని ఆదేశించారు.

బుఖారికిచెందిన కథనాలలో ఈ ఘటన ఇలా విపూలీకరించి యున్నది. హజ్రత్ జాబిర్ రజియల్లాహ్ అన్‌హుమా ఇలా ఉల్లేఖించారు. కాఅబ్ బిన్ అష్రఫ్‌ను ఎవరు హత్య చేయుదురు?, అతడు అల్లాహ్ మరియు అతని ప్రవక్త (స)ను చాలా బాధించాడు అని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అడిగారు. అందుకు ముహమ్మద్ బిన్ ముసల్మా (రజి) నిలబడి ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ! నేను అతనిని హత్యచేయుటను మీరు ఇష్టపడుదురా? అని విన్నవించుకున్నాడు. అప్పుడు హుజూర్ (స) అవును! అని సమాధానం ఇచ్చారు. కావున ముహమ్మద్ బిన్ ముసల్మా రజి కాఅబ్ వద్దకు వెళ్ళి ఇలా తన మాటలను వెల్లడించుకున్నాడు. ఆ వ్యక్తి ధనమును అర్పించమని మమ్ములను కోరుతున్నాడు. అతడు మమ్ములను సమస్యలలో పడవేసినాడు. అనగా ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఉద్దేశించి వారు (స) మా నుండి ధనమును యాచించుచున్నారు, మమ్ములను సమస్యలో పడవేశారు. కావున నీ నుండి అప్పు తీసుకోవడం కోసం నేను నీ వద్దకు వచ్చాను. అందుకు అతడు “దేవుని ప్రమాణం! మీరు అతని వలన అలసిపోతారు. అనగా ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వలన ఆలసిపోతారు. వెనుకడుగు వేస్తారు” అని అన్నాడు. మొత్తానికి ముహమ్మద్ బిన్ ముసల్మా రజి ఇలా అన్నారు. మేము వారిని అనుసరిస్తున్నాము కావున, వారి భవిష్యత్తు ఎలా ఉంటుందో చూడనంత వరకు మేము వారిని వదిలి వేయడానికి ఇష్టపడడం లేదు. కావున ఒకటి లేదా రెండు విస్కలను నీవు మాకు అప్పుగా ఇవ్వమని మేము కోరుకుంటున్నాము. అందుకు కాఅబ్ “సరే అందుకోసం మీరు నా వద్ద ఏదైన తాకట్టు పెట్టండి ” అని అన్నాడు. అప్పుడు వారు తాకట్టుగా మేము ఏమి ఇవ్వవలెను అని అడిగారు. అందుకు కాఅబ్ “ మీరు మీ స్త్రీలను తాకట్టుగా పెట్టండి ” అని అన్నాడు. అప్పుడు వారు మేము ఎలా మా స్త్రీలను నీ వద్ద తాకట్టుగా పెట్టగలము? నిజానికి నీవు అరబ్ మొత్తంలో అందగాడివి అని సమాధానం ఇచ్చారు. అందుకు అతడు అలాగైనచో మీరు మీ కుమారులను తాకట్టు పెట్టండి అని అన్నాడు. అప్పుడు వారు మేము మా కుమారులను నీ వద్ద ఎలా తాకట్టు పెట్టగలము, అలా చేసినచో వారు ఒకటి రెండు విస్కల కోసం తమ కుమారులను తాకట్టు పెట్టుకున్నారని మాలో ప్రతి ఒక్కరిని ఇతరులు హేళన చేస్తారు కదా, ఇది మాకు చాలా సిగ్గు చేటు. కాని మేము నీ వద్ద మా కవచాలను తాకట్టు పెట్టేదము అని అన్నారు. కవచాలు అనగా ఇక్కడ యుద్ధ సామాగ్రి. ఆ తరువాత వారు కాఅబ్ మరొక సందర్భములో కలుసుకుంటామని మాట ఇచ్చి వెళ్ళిపోయారు. కావున వారు ఇచ్చిన మాట ప్రకారం ఒక రాత్రివేళ అతని ఇంటికి వెళ్ళారు. వారితో పాటు పాలు త్రాగినందున ఏర్పడిన సోదరుడైన అబూ నాయిలా కూడ వచ్చాడు. కాఅబ్ వారిని తన భవనంలోకి రమ్మని పిలిచాడు. వారు భవనంలోకి వెళ్ళి చూడగా అతడు పై అంతస్థు నుండి క్రింది అంతస్థుకు వస్తున్నాడు. ఆ తరుణంలో అతడి భార్య అతనితో ఈ సమయంలో ఎక్కడికి వెళ్ళుతున్నారు అని అడిగింది. అందుకు కాఅబ్ వీరు ముహమ్మద్ బిన్ ముసల్మా మరియు నా సోదరుడు అబూ నాయిలా లు. వారు నన్ను పిలిచారు. నేను వారి వద్దకే వెళ్ళుతున్నాను అని సమాధానం ఇచ్చాడు. అప్పుడు ఆమే నేను రక్తం కారుతున్న శబ్ధాన్ని వింటున్నాను అని మరల చెప్పింది. అందుకు కాఅబ్ ఇలా అన్నాడు. గౌరవనీయుడైన వ్యక్తిని రాత్రివేళ దాడి చేయుటకు పిలిచిన కూడ అతడు తప్పకుండా వెళ్ళుతాడు. మొత్తానికి ముహమ్మద్ ముసల్మా తనతో పాటు మరో ఇద్దరు వ్యక్తులను తీసుకవెళ్ళాడు. ముహమ్మద్ బిన్ ముసల్మా రజి ఆ ఇరువురితో కాఅబ్ వచ్చినచో నేను అతని తలవెంట్రుకలను పట్టుకుంటాను. వాటి వాసన చూస్తాను. నేను అతని వెంట్రుకలను గట్టిగా పట్టుకున్నవెంటనే మీరు ముందుకు వచ్చి అతనిని హతమార్చండి అని ముందుగానే చెప్పాడు. మొత్తానికి కాఅబ్ దుప్పటిని కప్పుకొని క్రిందికి దిగి వచ్చాడు. అతని నుండి సువాసనలు వెదజల్లుతున్నాయి. ముహమ్మద్ బిన్ ముసల్మా రజి అతనితో ఇలా అన్నాడు. ఈ రోజు వస్తున్న సువాసనను నేను గతంలో ఎప్పుడు కూడ ఆస్వాదించలేదు. అనగా చాలా మంచి సువాసన. అందుకు కాఅబ్ ఇలా అన్నాడు. నా వద్ద అరబ్‌కు చెందిన మహిళలలో అందరికంటే ఎక్కువ సువాసన గల మహిళ మరియు అందరి కంటే ఎక్కువ అందగత్తె కూడ ఉన్నది. అప్పుడు ముహమ్మద్ బిన్ ముసల్మా రజి అతనితో “ ఒకవేళ నీవు అనుమతించినచో నేను మీ వెంట్రుకలను పట్టుకొని చూడవచ్చునా? అని అడిగాడు. అందుకు అతడు సరే అని అన్నాడు. వారు అతని వెంట్రుకల వాసనను పీల్చి చూశారు. తమ మిత్రులకు కూడ వాసనను చూపించారు. ఆ తరువాత వారు అతనితో నీవు అనుమతిస్తున్నావా? అని అడిగగా, అవును అని సమాధానం ఇచ్చాడు. కావున ముహమ్మద్ బిన్ ముసల్మా రజి గట్టిగా అతనిని పట్టుకోగా వారి మిత్రులు అతనిని హత్యచేశారు. ఆ తరువాత వారు దైవ

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకొని హుజూర్ (స) సమాచారాన్ని అందించారు. **(సహీ బుఖారి, కితాబుల్ ముఘాజి, బాబ్ ఖతల కాఅబ్ బిన్ అష్రఫ్, కథనము 4037)**

కాఅబ్ (ను హత్య చేస్తుండగా ) గాయపడిన విషయాన్ని గూర్చి బుఖారికి చెందిన విశ్లేషణలలో ఈ విధముగా గలదు. ముహమ్మద్ బిన్ ముసల్మా రజి తన మిత్రులతో కలిసి కాఅబ్ బిన్ అష్రఫ్‌పై దాడి చేసి అతనిని హతమర్చారు. ఈ క్రమంలో వారిలో ఒకరైన హజ్రత్ హారిస్ బిన్ ఔస్ రజికు ఖడ్గపు కొన తగిలింది. ఫలితముగా వారు గాయపడ్డారు. తమ మిత్రుల ఖడ్గపు దాడివలన వారికి గాయమైనది. కావున వారు రజి తమ మిత్రున్ని ఎత్తుకొని వేగంగా మదీనాకు చేరుకున్నారు. ఆపై ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకున్నారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ హారిసా బిన్ ఔస్ రజి గాయంపై తమ ఉమ్మును ఔషదముగా వ్రాసారు. ఆ తరువాత వారికి ఎలాంటి బాధ కలుగలేదు. **(ఉమ్దతుల్ ఖారి, సంపుటి 17, పేజి 192, కితాబుల్ మఘాజి, బాబ్ ఖతల కాఅబ్ బిన్ అష్రఫ్ ప్రచురణ దాఆరుల్ అహయా అత్తారాసు బెహ్‌రూత్ 2003)**

కాఅబ్ బిన్ అష్రఫ్ యొుక్క హత్యను గూర్చిన ఘటనను సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స)లో ఈ విధముగా లిఖించడం జరిగింది. దానిని ఇప్పుడు నేను సంక్షిప్తముగా మీ ముందు వినిపిస్తాను. బదర్ యుద్ధం ఏ విధముగానైతే మదీనాకు చెందిన యూదుల మనస్సులో ఉన్నటు వంటి విధ్వేషాన్ని బయటికి వెళ్ళ దీసింది. మరియు బనూ ఖైనుఖా తెగవారిని మదీనా నుండి బహిష్కరింప జేసింది. అయినా కూడ ఇతర తెగలకు చెందిన యూదులు తమను తాము సంస్కరించు కొనుటకు ప్రయత్నించలేదు. పైగా వారు తమ అల్లరులు, అలజడులలో హద్దులు దాటిపోయారు. ఈ క్రమంలోనే కాఅబ్ బిన్ అష్రఫ్ హత్య కూడ జరిగింది. కాఅబ్ యూదమతానికి చెందిన వాడే అయినప్పటికి అతడు యూద వారసత్వానికి చెందిన వాడు కాదు. నిజానికి అతడు అరబ్ తెగకు చెందినవాడు. అతని తండ్రి అష్రఫ్ బనూ నబిహాన్ తెగకు చెందిన ఒక చురుకైన మరియు ఉత్సాహావంతమైన యువకుడిగా ఉండేవాడు. అతడు మదీనాకు వచ్చి బనూ నజీర్ తెగవారితో సత్సంబంధాలను కొనసాగించాడు. వారి మిత్రపక్షకుడైనాడు. చివరికి అతనికి ఎంతటి ప్రాధాన్యత లభించదనగా, బనూ నజీర్ తెగకే ఒక గొప్ప నాయకుడైన అబూ రాఫిఅ బిన్ అబూల్ హుఖైఖినా తన కుమార్తేను అతనికి ఇచ్చి వివాహం జరిపించాడు. ఆ మహిళ ద్వారా కాఅబ్ జన్మించాడు. అతడు పెద్దవాడైన తరువాత తన తండ్రిని మించిన ప్రాధాన్యతను, ప్రాముఖ్యతను సమకూర్చుకున్నాడు. ఎంతగా అనగా చివరికి అరబ్‌లో ఉన్నటు వంటి యూదులందరు అతనిని తమ నాయకుడిగా భావించు కోసాగారు. కాఅబ్ ఒక అందమైన రూపాన్ని కల్గియుండడమే కాకుండా మంచి వక్త, కవి, సంపన్నుడు. ఎల్లప్పుడు అతడు తన జాతికి చెందిన ధార్మిక పండితులను మరియు ప్రభావశీలురలను తమ బహుమానులు మరియు కానుకల ద్వారా తన చేతి క్రింద పెట్టుకునేవాడు. కాని గుణాల పరంగా చూసినచో అతడు చాలా చెడు స్వభావం గలవాడు. దొంగవ్యూహాలను రంచించేవాడు, అల్లరులు, అలజడులు సృష్టించుటలో చాలా నేర్పును కల్గినవాడు. అతనిలో లేని చెడుయే లేదు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాకు ప్రస్థానం చేసి వచ్చినప్పుడు ఆంc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు యూదుల మధ్య జరిగిన పరస్పర స్నేహం, శాంతి సామరస్యతలు, ఉమ్మడిగా శత్రువులను ఎదుర్కొవడం వంటి ఒప్పందంలో కాఅబ్ బిన్ అష్రఫ్ ఇతర యూద నాయకులతో కలిసి పాల్గొన్నాడు. బహిర్గతంగా వారు ఆ ఒప్పందాన్ని అంగీకరించారు కాని, కాఅబ్ మనస్సులో ద్వేషం, కోపం, శత్రుత్వపు నిప్పు రవ్వలు అగ్నికి ఆజ్యం పోస్తున్నాయి. అతని రహస్య వ్యవహారాలు మరియు గోప్యతతో కూడిన ఎత్తుగడలతో ఇస్లాం మరియు ఇస్లాం స్థాపకులై సల్లల్లాహు అలైహి వసల్లంను వ్యతిరేకించడం ప్రారంభించాడు. ఈ క్రమంలోనే ఈ విధముగా లిఖించబడి యున్నది. కాఅబ్ ప్రతి సంవత్సరం యూద పండితులకు, ధార్మిక వెత్తలకు చాలా బహుమానాలను అందించేవాడు. కాని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రస్థానం చేసి వచ్చిన తరువాత ఈ ప్రజలు తమ కానుకలను, బహుమతులను తీసుకోవడానికి అతని వద్దకు వచ్చినప్పుడు మాటలలో మాటలుగా అతని ముందు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రస్తావన జరిగింది. ఈ క్రమంలో అతడు వారిని తమ ధార్మిక గ్రంథాల ఆధారముగా హుజూర్ (స) గూర్చి అభిప్రాయాన్ని తెల్పమని కోరినాడు. అందుకు వారు చూడడానికి తౌరాత్‌లో మనకు ఏ ప్రవక్త అవతరించునని వాగ్దానం చేయబడింది బహుశా ఆ ప్రవక్తయే వీరు అని అనిపిస్తుంది అని అన్నారు. ఈ సమాధానం వినగానే కాఅబ్ చాలా ఆవేశానికి గురైనాడు. అందరిని చాలా దారుణంగా తిట్టాడు. దూషించాడు. వారిని పంపించాడు. వారికి ఇచ్చే కానుకలు మరియు బహుమతులను అతడు ఇవ్వలేదు. యూద పండితులకు భత్యం లేకపోవడం వలన కొన్ని రోజుల తరువాత వారు మరల కాఅబ్ వద్దకు వచ్చారు. ఆపై ఇలా అన్నారు. సంకేతాలను గుర్తించడంలో మేము పొరపాటు పడ్డాము. కావున మేము మరల క్షుణ్ణముగా పరిశీలించాము. నిజానికి ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వాగ్దానం చేయబడిన ప్రవక్త కాదు అని అతనితో అన్నారు. ఆ సమాధానం విన్న తరువాత కాఅబ్ కొంత శాంతించి నాడు. అతని ఉద్దేశం కూడ పూర్తి అయ్యింది కావున, ఆ తరువాత అతడు వారికి సంవత్సరం సరిపడ భత్యంను ఇచ్చినాడు. మొత్తానికి ఇదొక ధార్మిక పరమైన విధ్వేషం. దీనిని అతడు ఆ సందర్భములో వెల్లబుచ్చాడు. ఈ కారణం చేతనే అతనికి శిక్ష విధించుట ఏ మాత్రం సబబుగా కాదు. ఈ కారణం చేతనే అతనిపై ఆరోపణలు చేయలేము. కాని ఆ తరువాత నుండి కాఅబ్ అతి భయంకరముగా ద్వేషించడం మొదలు పెట్టాడు. చివరికి బదర్ యుద్ధం తరువాత అతడు చాలా భయంకరమైన, విధ్వంసంను సృష్టించునట్టి దుష్కార్యములకు పాల్పడ్డాడు. వాటి వలన ముసల్మానుల కొరకు అతి భయంకరమైన పరిస్థితులు ఎదురైనాయి. నిజానికి బదర్ యుద్ధం కంటే ముందు కాఅబ్ " ఈ ముసల్మానుల ఉత్సాహాం తాత్కాలికమైనది, నెమ్మది నెమ్మదిగా తగ్గిపోతుంది. ఆ తరువాత అందరు ఎవరి దారిన వారు తమ పూర్వపు మతంలోకి వెళ్ళిపోతారు" అని భావించాడు. కాని బదర్ యుద్ధంలో ముసల్మానులకు అసాధారణమైన విజయం లభించి, ఖురైష్ నాయకులలో అధికులు హత్య చేయబడి నప్పుడు ఈ నూతన ధర్మం దానికి అదే ముగిసిపోయే టట్లు లేదు అని భావించాడు. అందుకే బదర్ యుద్ధం తరువాత అతడు తన పూర్తి శక్తి సామర్థ్యములను తెలివి తేటలను ఇస్లాంను అంతం చేయడం కోసం ఖర్చుచేయుటకు కంకణం కట్టుకున్నాడు.

అతని మనస్సులో ఉన్నటు వంటి ఉక్రోషాన్ని, పగను మొదటిసారిగా ఎప్పుడు బహిర్గతం చేశాడనగా, బదర్ విజయపు మదీనాకు చేరుకున్నప్పుడు ఆ వార్తను విన్నటువంటి కాఅబ్ బహిరంగముగా, ప్రమాణం చేస్తూ, ఎంతో గట్టిగా ఎలుగెత్తి "ఈ వార్త అసత్యం అని తెలిసిపోతుంది. ఎందుకనగా ఖురైష్‌ల గొప్ప గొప్ప సైన్యంపై విజయం సాధించడం, మక్కాకు చెందిన ప్రముఖ గొప్పగొప్ప నాయకులు మట్టిలో కలిచిపోవడం వంటివి ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంకు సాధ్యం కాదు. ఒకవేళ ఈ వార్త నిజమే అయినచో ఇక ఈ జీవితం కంటే చావడం మేలు" అని ప్రకటించాడు. మొత్తానికి ఈ వార్త బలపర్చబడినప్పుడు కాఅబ్‌కు అతని ఊహకందని విధముగా ఈ విజయం ఇస్లాంకు పటిష్టతను చేకూర్చుతుందనే నమ్మకం కల్గింది. అందువలన అతడు ఆవేశంతో, పగతో రగిలిపోయాడు. వెంటనే ప్రయాణ ఏర్పాట్లు చేసుకొని మక్కాకు బయలుదేరినాడు. అక్కడికి చేరుకొని తన మాటకారి తనంతో, కవితా వాక్యంలో ఖురైష్‌ల గుండెలలో చల్లారిన విధ్వేషపు నిప్పు రవ్వలను రాజేసినాడు. వారి మనస్సులో ముసల్మానుల రక్తం కళ్ళ చూడాలనే కోరికను కల్పించినాడు. వారి హృదయాలను ప్రతీకారం అనే భావనలతో నింపినాడు. కాఅబ్ యొుక్క రెచ్చగొట్టు వాక్యల వలన మక్కా వారి గుండెలలో కాల్చి బూడిద చేయునట్టి అగ్గి రాజేసుకున్నది. అప్పుడు అతడు వారిని ఖానా కఅబ ప్రాంగణంలోకి తీసుకవెళ్ళి కఅబ పరదాలను వారి చేతులకు అందిస్తూ " ఇస్లాం మరియు ఇస్లాం స్థాపకుడిని నామరూపాలు లేకుండ చేయనంత వరకు మేము మనశ్శాంతితో కూర్చోము" అని ప్రమాణం చేయించాడు. మక్కాలో ఈ అగ్గిని రాజేసిన తరువాత ఆ దుష్టుడు కూర్చోకుండా చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి తెగల వైపు కూడ ప్రయాణించాడు. ఒక తెగలో తిరుగుతూ వారిలో ఇస్లాంకు వ్యతిరేకముగా ద్వేషాన్ని, పగను ప్రతీకారాన్ని పుట్టించినాడు. ఆ తరువాత మదీనాకు చేరుకొని ఉత్సాహంతో ఉండే తన కవితలలో చాలా చెడ్డగా ముసల్మాను మహిళలను గూర్చి వర్ణించ సాగాడు. చివరికి ప్రవక్త (స) వంశానికి చెందిన మహిళలను గూర్చి కూడ చెడుగా కవిత్వంలో పాడసాగాడు. ఆ కవితలను చుట్టు ప్రక్కల ప్రాంతాలలో పాడుకునేలా చేశాడు. చివరికి అతడు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను హత్య చేయుటకు కూడ పన్నాగాన్ని రచించాడు. ఈ క్రమంలోనే అతడు హుజూర్ (స)ను ఏదో ఒక విందుకు తన ఇంటికి ఆహ్వానించి, అక్కడే కొంత మంది యువకులను ఏర్పాటు చేసి వారి ద్వారా హుజూర్ (స) ను హత్య చేయించాలని ప్రణాళికను రచించాడు. కాని అల్లాహ్ అనుగ్రహం వలన సమయానికంటే ముందే అల్లాహ్ తాలా ఈ విషయాన్ని గూర్చి తెలుపడం వలన అతని ఎత్తుగడ నిర్వీర్యమైపోయింది.

పరిస్థితి ఇంతగా దిగజారిపోవడం, కాఅబ్ కు వ్యతిరేకముగా వాగ్దానం భంగం, తిరుగుబాటు, యుద్ధాన్ని ప్రోత్సహించడం, అల్లరులు, అలజడులు సృష్టించడం, దుర్భాషలాడడం, హత్యచేయుటకు ప్రణాళికలు రచించడం వంటి ఆరోపణలు పూర్తి ఆధారాలతో లభించడం వలన ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాకు వచ్చిన తరువాత హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు మదీనా ప్రజల మధ్య జరిగినటు వంటి ఒప్పందం ప్రకారం వారు (స) మదీనా అధికారిక ప్రాంతానికి రాజుగా, నాయకులుగా ఉన్నందున హుజూర్ (స) కాఅబ్ బిన్ అష్రఫ్ తన చేష్టల వలన మరణశిక్షకు అర్హుడు అని తీర్పునిచ్చారు. అందుకే

తమ అనుచరులలో కొందరికి అతనిని హత్య చేయమని ఆదేశించారు. కాని ఆ సమయంలో కాఅబ్ సృష్టించిన అల్లరుల వలన మదీనాలో ఏర్పడిన పరిస్థితుల దృష్ట్యా అతనికి అందరి ముందు బహిరంగముగా ప్రకటన పూర్వకముగా మరణ శిక్ష విధించడం సమంజసం కాదు కావున, అలా చేసినచో మదీనాలో పరస్పర యుద్ధం ప్రారంభమవుతుంది, ఫలితముగా అందులో అసంఖ్యాక ప్రజల రక్తం కళ్ళ చూడవలసి వస్తుంది కావున ఆం హ్జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అన్ని రకాలుగా ఆలోచించి, సమంజసమైన త్యాగం చేస్తూ అంతర్జాతీయ స్థాయిలో రక్తం పాతం ప్రవహించకుండా అడ్డుకోవడం కోసం. ముసల్మానులు, యూదులు పరస్పరం పోరాడుకొని ప్రాణాలు అర్పించుకోవడం, నష్టాన్ని చేకూర్చుకోవడం మంచిది కాదని భావించి, ఆం హ్జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కాఅబ్‌ను బహిరంగముగా హత్య చేయకూడదని, కొందరు వ్యక్తులు నిశబ్ధముగా సమయంను చూసి అతనిని హత్య చేయమని ఆదేశించారు. ఈ బాధ్యతను హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఔస్ తెగకు చెందిన ఒక స్వచ్ఛమైన అనుచరుడు ముహమ్మద్ బిన్ ముసల్మా రజి కు అప్పగించారు. అంతేగాకా ఇందుకోసం ఎంచుకునే ఏ విధానమునైన ఆచరించుటకు ముందు ఔస్ తెగకు చెందిన ప్రధాన నాయకుడు సఅద్ బిన్ ముఆజ్ రజిను సంప్రదించి, ఆ తరువాతే హత్య చేయమని సూచించారు. అందుకు ముహమ్మద్ బిన్ ముసల్మా రజి ఇలా విన్నవించుకున్నారు. ఓ రసూలుల్లాహ్ (స)! ఎవరికి తెలియకుండా హత్య చేయడం కోసం ఏదో ఒక సాకును చూపించవలసి ఉంటుంది కదా!. అనగా ఏదో ఒక కథను అల్లి అతనిని అతని ఇంటి నుండి బయటకి అదికూడ ఎవరు లేని చోటకు తీసుకవెళ్ళాలి కదా!. అప్పుడు హుజూర్ (స) ఏకాంతంలో శిక్షగా ఆ హత్య చేయడం వలన చోటుచేసుకునే గొప్ప ప్రయోజనాలను దృష్టియందుంచుకొని వారికి అనుమతినిచ్చారు. కావున ముహమ్మద్ బిన్ ముసల్మా రజి సఅద్ బిన్ ముఆజ్ సలహాలు, సూచనలతో అబూ నాయిలా మరియు మరో ఇద్దరు అనుచరులను తమ వెంట తీసుకొని కాఅబ్ ఇంటికి చేరుకున్నారు. ఆ సమయంలో కాఅబ్‌ను తన ఇంటి నుండి బయటికి రమ్మని పిలిచి అతనితో ఇలా అన్నారు. మా నాయకుడు అనగా ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మా నుండి ధనసహాయంను అడుగుతున్నారు. మా పరిస్థితులు అంత బాగా లేవు. నీవు మాపై దయచూపి కొంత నగదును అప్పు ఇవ్వగలవా? అని అడిగారు. ఈ మాట వినగానే కాఅబ్ సంతోషంతో ఎగిరిగంతులేశాడు. ఆపై ఇలా అన్నాడు. దేవుని ప్రమాణం! ఇప్పుడే ఏమైంది?. మీరు ఆ వ్యక్తి వలన విసిగి ఆ వ్యక్తిని వదిలి వేసే రోజు కూడ సమీపంలోనే ఉన్నది అన్నాడు. అందుకు ముహమ్మద్ బిన్ ముసల్మా రజి " మంచిది! మేము ప్రస్తుతం ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను అనుసరిస్తున్నాము. భవిష్యత్తులో వారి ఈ మతం ఏ స్థితికి చేరబోతుందో చూడదలుచుకున్నాము. ఏది ఏమైన నీవు మాకు అప్పు ఇవ్వగలవా? లేదా? ముందు చెప్పుము" అని అడిగారు. అప్పుడు కాఅబ్ హా! ఎందుకు ఇవ్వను. కాని ఏదైన వస్తువును తాకట్టు పెట్టండి అని అన్నాడు. ఈ క్రమంలో అతడు ముందుగా వారి మహిళలను ఆ తరువాత వారి కుమారులను తాకట్టు పెట్టమని అడిగాడు. ఈ అంశంను గూర్చి బుఖారికి చెందిన కథనమును ముందే నేను ప్రస్తావించడం జరిగింది. చివరికి అతడు ఆయుధాలను తాకట్టు పెట్టుకోవడానికి సిద్ధమైనాడు. ముహమ్మద్ బిన్ ముసల్మా రజి మరియు అతని మిత్రులు రాత్రివేళ వస్తాము అని వాగ్దానం చేసి వెళ్ళిపోయారు. రాత్రి కాగానే వీరు తమ ఆయుధాలను తీసుకొని కాఅబ్ ఇంటికి చేరుకున్నారు. అతనిని ఇంటి నుండి బయటికి మాటలలో పెట్టి తీసుకవచ్చారు. కొంత దూరం అలా నడుచుకుంటూ వెళ్ళిన తరువాత వారు అతనిని కదలకుండా పట్టుకున్నారు. అప్పటికే ఆయుధాలతో సిద్ధముగా ఉన్నటు వంటి ఆ మిగిలిన అనుచరులు ఖడ్గంతో దాడులు చేశారు. అతనిని హతమార్చినారు. మొత్తానికి కాఅబ్ ప్రాణాలు విడిచి నేలపై పడిపోయాడు. ముహమ్మద్ బిన్ ముసల్మా రజి మరియు వారి మిత్రులైన అనుచరులు అక్కడి నుండి బయలుదేరి ఆం హ్జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకోని హుజూర్ (స)కు అతని మరణవార్తను అందించారు.

కాఅబ్ చనిపోయిన వార్త నలుదిక్కులకు వ్యాపించినప్పుడు నగరంలో ఒక ఉద్రికత్త వాతవరణం నెలకొన్నది. యూదులు కూడ తీవ్ర ఆగ్రహానికి గురైనారు. మరుసటి రోజు ఉదయం యూదుల ఒక బృంధం ఆం హ్జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి వచ్చి నా నాయకుడైన కాఅబ్ బిన్ అష్రఫ్ ఈ విధముగా హత్య చేయబడ్డాడు అని ఫిర్యాదు చేసింది. ఆం హ్జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి మాటలను విన్న తరువాత ఇలా అన్నారు. కాఅబ్ ఎలాంటి నేరాలకు పాల్పడాడ్డో మీకు తెలియదా?. ఆ తరువాత హుజూర్ (స) కాఅబ్ చేసిన తప్పులను ఒక్కొక్కటిగా లెక్కించారు. అనగా వాగ్దానం భంగం, యుద్దానికి ప్రోత్సహించడం, అల్లరులు, అలజడులు సృష్టించడం, అశ్లీలతను వ్యాపింపజేయడం, కుట్రలు కుతంత్రాలకు పాల్పడడం వంటివాటిని గుర్తు చేశారు. అందువలన ఆ బృంధ సభ్యులు భయంతో మౌనంగా ఉండిపోయారు. ఆ తరువాత ఆం హ్జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారితో ఇలా అన్నారు. ఇకనైన మీరు శాంతి, సామర్యసలతో, ఒకరికొకరు సహకరించు కుంటూ ఉండడానికి ప్రయత్నించండి. విద్వేషం, అల్లరులు,అలజడులకు భీజం వేయకండి అని హెచ్చరించారు. కావున యూదులు అందుకు అంగీకరించడం మరల ఒక నూతన ఒప్పందాన్ని వ్రాసుకోవడం జరిగింది. యూదులు ముసల్మానులతో శాంతి సామరస్యలతో ఉంటామని, ఎలాంటి అల్లరులకు పాల్పడమని వాగ్దానం చేశారు. ఈ ఒప్పందమును హ్జ్రత్ అలీ రజియల్లాహ్ తాలా అన్‌హు గారికి అప్పగించడం జరిగింది.

ఆ తరువాత యూదులు కాఅబ్ బిన్ అష్రఫ్ యొక్క హత్యను గూర్చి మరెప్పుడైన చర్చించినట్లు, అందుకు ముసల్మానులను దోషులుగా పేర్కొన్నట్లు చరిత్రలో ప్రస్తావించబడలేదు. ఎందుకనగా వారి హృదయాలు కూడ కాఅబ్ చేసిన తప్పులను అంగీకరించాయి, కావున అతడు ఆ శిక్షకు అర్హుడే అని భావించారు.

మొత్తానికి ఆనాటి ఆచరణలో ఉన్నటు వంటి చట్టాల ప్రకారం, లేదా విధానాల ప్రకారం కాఅబ్‌ను శిక్షించిన విధానం మరియు యూదులు అట్టి శిక్షపై మౌనంగా ఉండడం నిజంగా కాఅబ్ శిక్షకు అర్హుడే అని అంగీకరించినట్లు అర్థం.

కొంత మంది చరిత్ర కారులు ఆం హ్జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక అన్యాయమైన హత్య చేయించారని ఆరోపణలు చేస్తుంటారు. ఇది నిజం కాదు. ఇది అన్యాయమైన హత్య కాదని తెలుసుకోవాలి. ఎందుకనగా కాఅబ్ బిన్ అష్రఫ్ ఆం హ్జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో శాంతియుతముగా ఉంటానని ఒప్పందం చేసుకున్నాడు. పైగా ముసల్మానులకు వ్యతిరేకముగా నడుచుకోవడంను ప్రక్కన పెట్టినచో అతడు బయటి శత్రువుల దాడుల నుండి ముసల్మానులను కాపాడుతాను అని, ముసల్మానులతో మిత్ర స్వభావంతో వ్యవహరిస్తాను అని వాగ్దానం కూడ చేశాడు. అంతేగాకా మదీనాలో ఏర్పాటు చేయబడిన పాలాన అధికారానికి న్యాయాధికారి, ప్రధానమంత్రి కూడ ఆం హ్జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అని, అన్ని రకాల వివాధాలలో వారు ఇచ్చిన తీర్పునే ధర్మబద్ధముగా అంగీకరిస్తామని కూడ స్వీకరించాడు. ఈ క్రమంలోనే హ్జ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఇలా వ్రాసారు. చరిత్రను చూసినచో తెలియునదేమనగా, ఈ ఒప్పందం ప్రకారమే యూదులు తమ సమస్యలను ఆం హ్జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ముందు విన్నవించుకునేవారు, హుజూర్ (స) వారి ధర్మశాస్త్రము ప్రకారం తీర్పును ఇచ్చేవారు. ఇలాంటి వాతవరణం నెలకొన్న తరువాత కాఅబ్ తన అన్ని రకాల ఒప్పందాలను ప్రక్కన పెట్టి, వాటిని ఆచరించకుండా కేవలం ముసల్మానులతోనే కాకుండా స్వయముగా తాను అంగీకరించిన ప్రభుత్వానికి కూడ ద్రోహం తలపెట్టే విధముగా నడుచుకున్నాడు. ఇక్కడ ముసల్మానులకు ద్రోహం చేయడం కాదు, అతడు ఏకంగా ప్రభుత్వానికే ద్రోహాన్ని తలపెట్టాడు. ఎందుకనగా ఆం హ్జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంయే ఆ ప్రభుత్వానికి ప్రధానఅధ్యక్షులు. కావున కాఅబ్ మదీనాలో అల్లరులు, అలజడులకు భీజం వేశాడు. రాజ్యంలో యుద్ధపు వాతవరణాన్ని నెలకొల్పినాడు. ముసల్మానులకు వ్యతిరేకముగా అరబ్ తెగలలో అతి భయంకరమైన విద్వేషాన్ని నింపాడు. అన్నింటిని మించి ఆం హ్జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను హత్య చేయాలని ప్రయత్నించాడు. వీటి అన్నింటిని అతడు ఏ సమయంలో తలపెట్టినాడనగా నిజానికి ముసల్మానులు నలువైపుల నుండి సమస్యలో చిక్కుకున్నప్పుడు, కష్టాలలో ఉన్నప్పుడు ఇలాంటి తీవ్ర ఇబ్బంది కరమైన పరిస్థితులను సృష్టించాడు. ఆయా పరిస్థితులలో కాఅబ్ నేరం ఒకవిధముగా చెప్పదలచినచో నేరాలన్నింటిని చూసినచో అతనికి ఆ నేరాల కారణంగా శిక్షను విధించకూడదా?. అందుకే ఈ శిక్షను విధించడం జరిగింది. నేడు కూడ చాలా గొప్పవిగా భావించబడే దేశాలలో కూడ ఎవరైన ద్రోహానికి పాల్పడినచో లేదా వాగ్దానం భంగానికి పాల్పడినచో లేదా

**అహ్‌దీస్ బోధనలు**

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **"ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు."** (కంజూలుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్ది, 38671)

దుఆ ఆశించువారు: ***Muhammad Nazeer Ahmad sb, Palakurthy, warangal, (Telangana)***

**అహ్‌దీస్ బోధనలు**

**"ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణమేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను." అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్)

దుఆ ఆశించువారు: ***Muhammad Vazeer Ahmad sb Babu, C.C.Kunta, Zila Mahboobnagar, (Telangana)***

వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినచో వారు చేసిన నేరాలకు కూడ అట్టి నేరస్థులకు మరణశిక్షను విధించడం జరుగుతుంది. అలాంటప్పుడు ఆరోపణలు ఎందుకు. నేడు ఫలస్తీన్ మరియు ఇజ్రాయిల్ దేశాల మధ్య కూడ ఇదే కొనసాగుతున్నది. ఇంతకు మించి అన్యాయం జరుగుతుంది. ఆ దౌర్జన్యాలు ఏ విధముగా కూడ సమంజసం కావు.

మరల శిక్షించిన విధానంపై కూడ ఆరోపణలు చేస్తుంటారు.

రాత్రివేళ చంపడం జరిగింది. అంత రహస్యముగా చంపవలసిన అవసరం ఏమున్నది?. ఈ విషయంలో గుర్తుంచుకోవలసినదేమనగా, అరబ్‌లో ఆ సమయంలో ఒక నిర్ధేశిత ప్రభుత్వం లేదు. ఒక నాయకుడిని ఎన్నుకున్నారు. కాని కేవలం ఆ ఒక్క నాయకుడికే తీర్మాణ హక్కును కల్పించకుండా తమ తమ తెగలలో కూడ తమ సమస్యలను తీర్మాణించుకునే వెసలు బాటు కూడ కల్పించడం జరిగింది. కావున ఒక వ్యక్తి కోరుకున్నచో తెగలోనైన లేదా నాయకుని వద్దనైన తమ సమస్యను పరిష్కరించు కోవచ్చును. కాని ఏదేని సమఖ్యమైన సమస్య వచ్చినప్పుడు మాత్రం పరిష్కారం కోసం అందరు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకే వచ్చేవారు. ఒకవేళ వారు కోరుకున్నచో ఈ ఇరు తెగల వారు కూడ ఆ సమస్యను పరిష్కరించు కోవచ్చును. ఇలాంటి పరిస్థితులలో కాఅబ్‌కు వ్యతిరేకముగా వ్యాజ్యము మోపడానికి మరియు అతనికి మరణ శిక్షను విధించుటకు న్యాయస్థానం ఎక్కడ ఉన్నది?. ఒకవైపు ముసల్మానులకు ద్రోహం తలపెట్టిన మరియు ప్రతి రోజు ఏదో ఒక క్రొత్త రకం సమస్యను సృష్టిస్తున్న కూడ తాను నాయకత్వం వహిస్తున్న యూదుల వద్దనే అతనిపై ఫిర్యాదు చేయవలసి ఉండెనా?. అందుకే యూదుల వద్దకు వెళ్ళవలసి ఉండెను అనే ప్రశ్నయే ఇక్కడ తలెత్తదు. లేదా మదీనాపై కొన్ని నెలల క్రితమే దాడికి ప్రయత్నించిన సులైమ్ మరియు ఘత్ఫాన్ తెగల వారి వద్దకు వెళ్ళి అన్యాయం జరిగిందని ఫిర్యాదు చేయవలెనా?. వారు కూడ ఆయా తెగలవారికి చెందినవారే కదా! అలాంటప్పుడు మరి న్యాయం ఎలా జరుగుతుంది?. మొత్తానికి ఆయా పరిస్థితులన్నింటిపై దృష్టి సారించిన తరువాత తెలియునదేమనగా, ముసల్మానులకు ఆ ఒక్క మార్గం తప్ప మరొక మార్గమే కనిపించలేదు. అనగా ఒక వ్యక్తి వలన విద్వేషాలు పెరుగడం, యుద్ధం మొదలు కావడం, అల్లరులు, అలజడులు నెలకొనడం, హత్యయత్నాలు జరుగడం పైగా అతడు ప్రాణాలతో ఉండడం వలన దేశానికి, సమాజానికి కీడుగా నిర్ధారించబడిన తరువాత, దేశ మరియు సమాజ రక్షణకోసం , శాంతి భద్రతలను నెలకొల్పడం కోసం సమయం చూసి అతనిని హతమార్చినచో తప్పు ఏముంది?. సమాజం ఆశాంతికి గురికావడం మరియు ప్రజల ప్రాణాలు ఆపదలో ఉండడం, దేశ భద్రత నాశనం కావడం కన్న అట్టి దుష్టుడిని, దుర్మార్గుడిని హతమార్చడమే ఉత్తమం కదా!.

అల్లరులు, అలజడులు ఒక హత్యకంటే పెద్ద నేరం అని అల్లాహ్ తాలాయే తెల్పుచున్నాడు. మొత్తానికి ఆ ఒప్పందం ప్రకారం చూసినచో అనగా ప్రస్థానం తరువాత ముసల్మానులు మరియు యూదులు చేసుకున్న ఒప్పందం ప్రకారం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక నగరపు ఒక నాగరీకుడే కాకుండా ఆ నగరంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వానికి నాయకులు అనే విషయాన్ని కూడ గుర్తుంచుకోవాలి. అంతేగాకా రాజకీయ వ్యవహారాల దృష్ట్యా మరియు ఇతర సమస్యల దృష్ట్యా అనుకూలమైన పరిష్కారంను చూపించే అధికారం కూడ హుజూర్ (స)కు కల్పించడం జరిగింది.

మొత్తానికి హుజూర్ (స) మదీనాలో శాంతిభద్రతల ప్రయోజనాల దృష్ట్యా కాఅబ్ తలపెట్టిన అల్లరులు, అలజడుల కారణంగా అతనికి మరణశిక్ష విధించినచో ఇందులో ఏ మాత్రం తప్పులేదు. కావున 1300 సంవత్సరాల తరువాత ఇస్లాం పై చేస్తున్న ఈ ఆరోపణకు నేటి రోజులలో ఓరియంటలీస్ట్‌లు చేస్తుంటారు, విమర్శకులు చేస్తుంటారు, ఈ ఆరోపణను అర్ధరహితమైనదిగానే చెప్పవచ్చును. ఎందుకనగా ఆ సమయంలో యూదులు హుజూర్ (స) సమాధానం విన్న తరువాత మరుమాట్లాడ కుండా వెళ్ళిపోయారు. **(సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స) రచయిత హజ్రత్ సాహెబ్జాదహ్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఎం.ఏ పేజి 466-472)**

ఈ మధ్య కాలంలోనే హజ్రత్ ఉమర్ రజి గారి కుమార్తె హజ్రత్ హఫ్సా రజి గారికి మరల వివాహం జరిగింది. హజ్రత్ హఫ్సా రజి హజ్రత్ ఉమర్ రజి గారి కుమార్తె. వారి వివాహం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో జరిగింది. ఈ వివాహంను గూర్చి వివరాలు ఈ విధముగా గలవు. హజ్రత్ హఫ్సా రజి గారి భర్త బదర్ యుద్ధంలో పాల్గొన్నారు. యుద్ధం నుండి తిరిగి వస్తున్న తరుణంలో అనారోగ్యమునకు గురై మృతి చెందారు. ఆ తరువాత ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ హఫ్సా రజిను వివాహం చేసుకున్నారు.

ఈ వివరణ బుఖారిలో ఈ విధముగా గలదు: హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ రజి ఇలా పేర్కొన్నారు. హజ్రత్ ఉమర్ రజి గారి కుమార్తె అయినా హజ్రత్ హఫ్సా రజి గారు తన భర్త మరియు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులైన ఖునైస్ బిన్ హుజాఫా సహమీ రజి బదర్ యుద్ధంలో పాల్గొని మదీనాలో మృతి చెందడం వలన వితంతువుగా మారిపోయారు. కథనములో ఈ విధముగా గలదు. హజ్రత్ ఉమర్ రజి ఇలా తెలిపారు. నేను ముందుగా హజ్రత్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ రజిను కలిసాను. వారి ముందు హఫ్సా వివాహంను ప్రస్తావించాను. ఒకవేళ మీరు కోరుకున్నచో హఫ్సా వివాహం మీతో జరిపించుతాను అని తెలిపాను. అందుకు హజ్రత్ ఉస్మాన్ రజి ఈ విషయంలో ఆలోచించి నా అభిప్రాయంను తెల్పుతాను అని సమాధానం ఇచ్చారు. హజ్రత్ ఉమర్ రజి మరల ఇలా తెలిపారు. నేను వారి సమాధానం కోసం చాలా రోజుల వరకు ఎదురుచూశాను. ఒకరోజు హజ్రత్ ఉస్మాన్ రజి నన్ను కలిసి ప్రస్తుతం నేను వివాహం చేసుకోలేను అని అన్నారు. మరల హజ్రత్ ఉమర్ రజి ఇలా తెలిపారు. ఆ తరువాత నేను హజ్రత్ అబూబకర్ రజిను కలిసాను. వారితో కూడ హఫ్సా రజి వివాహంను గూర్చి ప్రస్తావించాను. మీరు అంగీకరించినచో మీతో వివాహం జరిపిస్తాను అని తెలిపాను. అందుకు హజ్రత్ అబూబకర్ రజి మౌనంగా ఉండిపోయారు. నాకు ఎలాంటి సమాధానం ఇవ్వలేదు. హజ్రత్ ఉమర్ రజి మరల ఇలా తెలిపారు. హజ్రత్ ఉస్మాన్ రజి కంటే హజ్రత్ అబూబకర్ రజి మౌనం వలన నేను చాలా బాధ పడ్డాను. అనగా వారు తిరస్కరించినందున బాధ కల్గింది. మరల ఇలా తెలిపారు. కొన్ని రోజులు నేను మౌనంగా ఉన్నాను. ఆ తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వయముగా హజ్రత్ హఫ్సా రజి గారి వివాహ ప్రస్తావన పంపారు. కావున నేను హుజూర్ (స)తో వివాహం జరిపించాను.

**(సహి బుఖారి, కితాబుల్ ముఘాజి, బాబ్ హదీస్ 4005)**

సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స)లో ఈ విధముగా ఈ ఘటనను గూర్చి గలదు. " హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రజి కు ఒక కుమార్తె గలదు. ఆమే పేరు హఫ్సా. ఆమే వివాహం ఖునైస్ బిన్ హుజాఫా పేరుగల ఒక స్వచ్ఛమైన అనుచరుడుతో జరిపించారు. ఆ అనుచరుడు బదర్ యుద్ధంలో పాల్గొన్నాడు. బదర్ యుద్ధం తరువాత మదీనాకు తిరిగి వస్తున్న సమయంలో వారు అనారోగ్యమునకు గురై, ఆ అనారోగ్యంతోనే మృతి చెందారు. వారు మృతి చెందిన కొన్ని రోజుల తరువాత హజ్రత్ ఉమర్ రజి హఫ్సా రజికు మరల వివాహం చేయాలని నిశ్చయించుకున్నారు. ఆ సమయంలో హఫ్సా రజి గారి వయస్సు 20 సంవత్సరాలు మాత్రమే. హజ్రత్ ఉమర్ రజి తమ సాధారణ స్వభావం వలన స్వయముగా హజ్రత్ ఉస్మాన్ రజిను కలిసి వారితో " ప్రస్తుతం నా కుమార్తె హఫ్సా వితంతువుగా ఉన్నది. ఒకవేళ మీరు రజి ఇష్టపడినచో మీ వివాహం వారితో జరిపించుతాను " అని అన్నారు. కాని హజ్రత్ ఉస్మాన్ రజి ఆ ప్రస్తావనను దాటవేశారు. ఆ తరువాత హజ్రత్ ఉమర్ రజి హజ్రత్ అబూబకర్ రజిను కలిసి వివాహ ప్రస్తావన చేశారు. కాని హజ్రత్ అబూబకర్ రజి మౌనాన్ని పాటించారు. ఎలాంటి సమాధానంను ఇవ్వలేదు. అందుకు హజ్రత్ ఉమర్ రజి చాలా బాధపడ్డారు. వారు ఆ బాధతోనే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకొని హుజూర్ (స)తో జరిగిన విషయాన్ని ప్రస్తావించారు. అప్పుడు హుజూర్ (స) ఇలా అన్నారు. ఉమర్ ! నీవు ఏ మాత్రం బాధపడకుము. దేవుడు కోరుకున్నచో హఫ్సాకు ఉస్మాన్ మరియు అబూబకర్ ల కంటే గొప్పభర్త లభిస్తాడు. అదే విధముగా ఉస్మాన్‌కు హఫ్సా కంటే గొప్ప భార్య లభిస్తుంది.

హుజూర్ (స) ఇలా ఎందుకు తెలిపారు అనగా హుజూర్ (స) హఫ్సాను వివాహం చేసుకోవాలనుకున్నారు. అదే విధముగా తమ కుమార్తె ఉమ్మే కుల్సూమ్ రజిను హజ్రత్ ఉస్మాన్ రజికు ఇచ్చి వివాహం చేయాలనుకున్నారు. ఈ విషయం హజ్రత్ అబూబకర్ రజి మరియు హజ్రత్ ఉస్మాన్ రజి ఇరువురికి తెలుసు. అందుకే

| వర్తమాన ఖలీఫా వాఖ్యములు | "అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్గె ఆందోళన కూడ దూరం కాదు. " (జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018) |
| --- | --- |

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*

సాబిర్ బుర్ఖా హౌజ్ ఖాదియాన్



SABIR BURQA HOUSE
ALL TYPES OF READYMADE BURQA

ఫోన్ ద్వారా ఆర్డర్లు పంపినచో బుర్ఖాలు
కొరియర్ ద్వారా కూడా పంపబడును

CIVIL LINES ROAD, OPP: FOUR STORY QADIAN
CONTACT NO:98884 45694 (SABIR AHMAD)

వారు ఇరువురు హజ్రత్ ఉమర్ రజి ప్రస్తావనను దాటవేశారు. ఆ తరువాత కొన్ని రోజులకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఉస్మాన్ రజికు తమ కుమార్తే ఉమ్మేకుల్సూమ్ రజిను ఇచ్చి వివాహంను జరిపించారు. ఆ తరువాత హుజూర్ (స) స్వయముగా తమ వైపు నుండి హజ్రత్ ఉమర్ రజికు హఫ్సాను వివాహం చేసుకునే సందేశాన్ని పంపించారు. హజ్రత్ ఉమర్ రజి ఇంతకు మించి మరేమి కావాలి. వారు రజి చాలా సంతోషంతో ఈ సంబంధాన్ని స్వీకరించారు. అలా హిజ్రి 3వ సంవత్సరం షఅబాన్ మాసంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ హఫ్సాను వివాహం చేసుకోగా, వారు రజి దైవ ప్రవక్త (స) సతీమణులలో ఒకరిగా నిలిచారు. ఈ వివాహం జరిగిన తరువాత హజ్రత్ అబూబకర్ రజి హజ్రత్ ఉమర్ రజితో ఇలా అన్నారు. బహుశా నా వలన నీ మనస్సు చాలా బాధ పడి ఉండవచ్చును. వాస్తవం ఏమిటనగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ వివాహంను గూర్చి ఆలోచించిన విషయం నాకు తెలుసు. కావున హుజూర్ (స) అనుమతి లేకుండా నేను హుజూర్ (స) మాటను నీకు చెప్పలేను కదా!. హాఁ! ఒకవేళ హుజూర్ (స) వివాహం చేసుకోవాలని నిశ్చయించు కోనిచో నేను ఎంతో సంతోషంగా హఫ్సాను వివాహం చేసుకునేవాడిని.

హఫ్సా రజి వివాహంలో చోటు చేసుకున్న ఒక ప్రత్యేకత ఏమిటనగా వారు హజ్రత్ ఉమర్ రజి గారి కుమార్తే. వారు (హజ్రత్ ఉమర్ రజి ) హజ్రత్ అబూబకర్ రజి తరువాత అనుచరులందరిలో గొప్ప అనుచరుడిగా పరిగణించబడే వారు. పైగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి నిర్ణయిత ప్రముఖులలో ఒకరు. కావున పరస్పర అనుబంధాలను పటిష్టం చేసుకోవడం కోసం మరియు హజ్రత్ ఖునైస్ బిన్ హుజాఫా రజి గారి అకాల మరణం వలన హజ్రత్ఉమర్ రజికు మరియు హజ్రత్ హఫ్సా రజికు ఏర్పడిన దు:ఖాన్ని దూరం చేయడం కోసం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హఫ్సాను వివాహం చేసుకోవడం సమంజసం అని భావించారు. ఈ వివాహం వెనుక గల రెండవ ప్రత్యేకత ఏమిటనగా, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఎంత మంది ఎక్కువ సతీమణులు ఉన్నచో అంత ఎక్కువగా ఇస్లాం ప్రచారం మరియు ముసల్మానుల శిక్షణ, బోధనల కార్య క్రమాలను అంత విశృతముగా, ఎంతో సులువుగా, ఎంతో గొప్పగా, ఉన్నతముగా జరిపించవచ్చునని హుజూర్ (స) భావించారు. ఎందునగా మహిళలు పురుషులలో సగ భాగం కావున, ఒక విధముగా చూసినచో అంత కంటే ఎక్కువే. " **(సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స) హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఎం.ఏ పేజి 477-478)**

హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి గారు మరల ఇలా తెలిపారు. " హజ్రత్ హఫ్సా రజికు వివాహ సమయంనాటికి 21 సంవత్సరాల వయస్సు గలదు. హజ్రత్ ఆయిషా రజి తరువాత వారు కూడ అనుచరులలో ఒక గొప్ప అనుచరుడి కుమార్తెగా స్థానంను కల్గియున్నారు.

ప్రవక్త గారి పవిత్ర సతీమణుల లో వారికి కూడ ఒక ప్రత్యేక స్థానం గలదు. హజ్రత్ ఆయిషా రజితో పాటు కూడ వారికి చాలా మంచి సాన్నిహిత్యం ఉండేది. ఇలాంటి బంధంలో అప్పుడప్పుడు ఎదురయ్యే చిన్న చిన్న విషయాలను మినహాయించి మిగిలిన అన్ని సమయాలలో వారు ఇరువురు చాలా ప్రేమాభిమానలతో కలిసి మెలసి ఉండేవారు. హజ్రత్ హఫ్సా రజి కు చదవడం వ్రాయడం వచ్చును. కావున హదీస్‌లలో ఒక కథనం ఈ విధముగా గలదు. వారు రజి షిఫా బిన్త్ అబ్దుల్లాహ్ రజి అనే ఒక మహిళ అనుచరురాలి వద్ద చదవడం, వ్రాయడం నేర్చుకున్నారు. వారు హిజ్రి 45వ సం॥లో 63 సంవత్సరాల వయస్సులో మృతి చెందారు. " **(సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స) హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఎం.ఏ పేజి 480)**

ఆ మధ్యకాలంలోనే హజ్రత్ ఇమాం హసన్ రజి జన్మించారు. హజ్రత్ అలీ బిన్ అబూ తాలిబ్ రజికు హిజ్రి 3వ సంవత్సరం మధ్య రమజాన్ మాసంలో హజ్రత్ ఇమాం హసన్ రజి జన్మించారు. కొందరు వారు హిజ్రి 3వ సం॥ షహబాన్ మాసంలో జన్మించారని పేర్కొన్నారు. మరి కొందరు వారు రజి ఉహద్ యుద్ధం జరిగిన ఒక సంవత్సరం తరువాత జన్మించారని, మరి కొందరు రెండు సంవత్సరాల తరువాత జన్మించారని పేర్కొన్నారు. షారిఅ బుఖారి అల్లామా ఇబ్నే హజర్ ఉ స్కాలని మొదటి కథనమే సరైనది మరియు నమ్మదగినది అని పేర్కొన్నారు. హజ్రత్ అలీ రజి వారికి హర్‌బ్ అని నామకరణం చేయగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ పేరును మార్చి హసన్ అని నామకరణం చేశారు. జన్మించిన 7వ రోజున హుజూర్ (స) వారి హఖీఖ చేశారు. వారి తలవెంట్రుకలను తీయించారు. తల వెంట్రుకలకు సమతూకంగా వెండిని దానం చేయమని ఆదేశించారు. ఉమ్మే ఫజల్ ఒకసారి ఇలా విన్నవించుకున్నారు. ఓ రసూలుల్లాహ్(స) ! నేను ఒక కల చూశాను. మీ శరీరపు ఒక భాగం మా ఇంట్లో ఉన్నది లేదా నా గదిలో ఉన్నది అని విన్నవించుకున్నారు. అందుకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నీవు చాలా మంచి కలను చూశావు అని అన్నారు. అనగా ఫాతిమాకు ఒక కుమారుడు జన్మించును. నీవే ఆ బాలుడి పెంపక బాధ్యతలను చూసేదవు. నీవే ఆ బాలుడికి ఖుస్మాతో పాటుగా పాలు పట్టించేదవు అని అన్నారు. ఉమ్మే ఫజల్ నిజానికి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి పిన్నాన్న అయినా హజ్రత్ అబ్బాస్ రజి గారి శ్రీమతి. వారి కుమారుడి పేరు ఖుస్మా. ఈ క్రమంలోనే హజ్రత్ ఇమాం హసన్ రజి జన్మించారు. ఉమ్మే ఫజల్‌యే వారికి ఖుస్మాతో పాటుగా పాలు పట్టించారు.

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మీతో సంభాషించిన విషయాలలో కొన్నింటిని మాకు కూడ తెలియజేయండి అని హజ్రత్ హసన్ బిన్ అలీ రజిను అడుగగా, వారు ఇలా వినిపించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఒక మాట నాకు చాలా బాగా గుర్తున్నది. నేను ఒకసారి దానధర్మాలకు చెందిన ఖర్జూర ఫలములలో నుండి ఒక ఖర్జూర ఫలమును నోటిలో వేసుకున్నాను. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నా నోటిలో నుండి ఆ ఖర్జూర ఫలమును బయటకి తీసి దానిని ఖర్జూరపు ఫలములలో కలిపి వేశారు. అప్పటికే ఆ ఖర్జూర ఫలముకు నా ఉమ్ము అంటుకున్నది. ఎవరో ఒకరు ఇలా విన్నవించుకున్నారు. ఓ రసూలుల్లాహ్ (స)! ఒక చిన్న ఖర్జూరమే కదా!.

అందుకు హుజూర్ (స) " మా కోసం అనగా ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం కుటుంబీకుల కోసం దానధర్మములకు చెందిన ఏదియు హలాల్ (సమంజసం) కాదు" అని తెలిపారు.

హజ్రత్ అనస్ బిన్ మాలిక్ రజిఇలా ఉల్లేఖించారు. హజ్రత్ హసన్ రజి ను మించి మరెవ్వరు కూడ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పోలికలను కల్గిలేరు. హజ్రత్ ఇబ్నే అబ్బాస్ రజి ఇలా తెలిపారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒకసారి హజ్రత్ హసన్‌రజిను ఒక భుజంపై ఎత్తుకొని ప్రయాణిం చారు. ఎవరో ఒకరు ఇలా అన్నారు. ఓ రాజకుమారుడా! నీవు ఎంత గొప్ప సవారిపై స్వారి చేస్తున్నావో కదా!. అందుకు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం " ఆ సవారి ఎంతో మంచిది. వారికి వారి మనుమడు అంటే చాలా ప్రేమ" అని అన్నారు.

హజ్రత్ బరాఅ రజి ఇలా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హసన్ బిన్ అలీని తమ ఒక భుజంపై ఎత్తుకొని ఉండగా నేను చూశాను. ఆ సమయంలో హుజూర్ (స) ఇలా దుఆ చేస్తున్నారు. ఓ అల్లాహ్! నేను ఇతనితో స్నేహం చేస్తున్నాను. నీవు కూడ స్నేహం చేయుము. మరికొన్ని కథనాలలో ఇలా గలదు. హజ్రత్ ఇమాం హసన్ రజికు విషం ఇవ్వడం వలన మరణించారు. **(అల్ అసబా, సంపుటి 1, పేజి 492, అల్ హసన్ ఇబ్నే అలీ, దారుల్ ఫికర్ బేహ్రూత్ 2001) (ఉసదుల్ ఘాబా, సంపుటి 2, పేజి 13 -16, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్)**

మొత్తానికి హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి గారు హజ్రత్ ఇమాం హసన్ రజి గారి జననంను గూర్చి ప్రస్తావించుతూ ఇలా తెలిపారు. " హిజ్రి 2వ సంవత్సరంలో జరిగిన సంఘటనలను చూసినచో హజ్రత్ అలీ రజి మరియు హజ్రత్ ఫాతిమా రజిల వివాహం జరిగింది. వారి వివాహానికి హిజ్రి 3వ సంవత్సరం రమజాన్ మాసానికి సుమారు 10 నెలల తరువాత ఒక కుమారుడు జన్మించాడు. ఆ బాలుడికి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హసన్ అని నామకరణం చేశారు. ఈ హసన్‌యే తరువాత కాలంలో ముసల్మానులకు ఇమాం హసన్ అలైహి రహ్మతుల్లాహ్ గా ప్రసిద్ధి చెందారు. హసన్ రజి తమ రూపురేఖల పరంగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను చాలా ఎక్కువగా పోలి ఉంటారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఏ విధముగానైతే తమ సంతానం పట్ల అమితమైన అభిమానం ఉండేదో అదే విధమైన అభిమానం హజ్రత్ ఫాతిమ రజి గారి సంతానం పట్ల కూడ ఉన్నది. హుజూర్ (స) ఎన్నో సార్లు ఈ విధముగా దుఆలు చేశారు. ఓ అల్లాహ్! నాకు ఈ పిల్లల పట్ల చాలా ప్రేమ ఉన్నది. నీవు కూడ వీరిని ప్రేమించుము. వీరిని ప్రేమించేవారిని కూడ నీవు ప్రేమించుము.

ఎన్నోసార్లు కనువిందు చేసిన దృశ్యమేమనగా, హుజూర్ (స) నమాజ్ చేస్తుండగా హసన్ రజి హుజూర్ (స)ను చుట్టుకునేవారు. రుకూ చేస్తున్నప్పుడు హుజూర్ (స) కాళ్ళ సందులో నుండి వస్తుపోతూ ఉండేవారు. కొన్ని సందర్భాలలో అనుచరులు అడ్డుకోవడానికి ప్రయత్నించేవారు. కాని హుజూర్ (స) అలా అడ్డుకోకూడదని వారికి చెప్పేవారు. వాస్తవానికి హసన్ రజి హుజూర్ (స)ను చుట్టుకోవడం వలన హుజూర్ (స) ఏకాగ్రత దెబ్బతినేది కాదు. అందుకే హుజూర్ (స) హసన్ రజి యొక్క అమాయ ప్రేమాభిమానలను బాల్య చేష్టలతో బహిర్గతం చేస్తుండగా అడ్డుకోవాలని చూసేవారు కాదు. ఇమాం హసన్ రజిను గూర్చి ఒకసారి హుజూర్ (స) నా ఈ బాలుడు సయ్యద్ అని తెలిపారు. అనగా నాయకుడు. ఒకానొక సమయంలో అల్లాహ్ తాలా ఇతని ద్వారా ముసల్మానులకు చెందిన రెండు వర్గాల మధ్యసమఖ్యను కుదుర్చును. కావున ఈ భవిష్యవాణి తన కాలంలో ఎంతో గొప్పగా పూర్తి గావించబడింది." **(సీరత్ ఖాతమున్నబియ్యీన్ సల్లల్లాహు అలైహి వసల్లం, హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఎం.ఏ పేజి 480-481)**

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇలా తెలిపారు. హజ్రత్ హసన్ రజి ఖిలాఫత్‌ను వీడి నాదృష్టిలో చాలా గొప్ప పని చేశారు. గతంలోనే వేలాది మంది రక్తాన్ని చిందించారు. కావున ఇంకా మరికొందరు రక్తాన్ని చిందించడాన్ని వారు ఇష్టపడలేదు. అందుకే ముఆవియా నుండి భత్యం తీసుకునేవారు. నిజానికి హజ్రత్ హసన్ రజి గారి ఈ పని వలన ” అనగా ఒప్పందం చేసుకున్నారు. “ షియ్యా ప్రజలకు బాధ కల్గింది. కావున వారు ఇమాం హసన్ రజి పట్ల పూర్తి అభిష్టాన్ని ప్రదర్శించలేదు. మేము ఇరువురిని కొనియాడుతున్నాము. “ అనగా హసన్ మరియు హుస్సైన్‌లను “ వాస్తవానికి ప్రతి వ్యక్తికి వేరు వేరు సామర్థ్యములు ఉంటాయి. హజ్రత్ ఇమాం హసన్ రజి ముసల్మానులు పరస్పరం యుద్ధం చేసుకోవడం, ఒకరిని ఒకరు చంపుకోవడంను ఇష్టపడలేదు. వారు కేవలం శాంతి సామరస్యతలను మాత్రమే దృష్టియందుంచుకున్నారు. కాని హజ్రత్ ఇమాం హుస్సైన్ రజి మాత్రం ఒక మోసగాడి, ఒక అబద్దాల కోరు చేతిపై బైఅత్ చేయడానికి సిద్దముగా లేకుండెను. ఎందుకనగా అలాంటి వారి వలన ధర్మము భ్రష్టుపడుతుంది. ఇరువురి సంకల్పములు చాలా గొప్పవి. ఇన్నమల్ ఆమాలు బిన్నియాత్” **(మల్ఫూజాత్ సంపుటి 8, పేజి 278-279, ఎడిషన్ 1984)** ఇది ఆ బాలురుల గాథ.

నేను గత కొన్ని జుమా ప్రసంగాల నుండి ఫలస్తీనీయుల కోసం దుఆ చేయమని తెల్పుచున్నాను. నేడు కూడ దుఆల వైపు పిలుపునిస్తున్నాను. దుఆలను కొనసాగించండి. దౌర్జన్యం చాలా పెరిగిపోయింది. హమాస్‌లో యుద్ధం పేరుతో అమాయక పిల్లలు, మహిళలు, వృద్ధులను, రోగులను చంపుతున్నారు. అన్ని రకాల యుద్ధ విధివిధానాలను, పద్దతులను ఈ అగ్రదేశాలు గాలికి వదిలివేశాయి. అల్లాహ్ తాలా ఈ ముస్లిం దేశాలకు వివేకాన్ని ప్రసాదించుగాకా!. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్‌హు 72, 73 సంవత్సరాలకు పూర్వమే ముసల్మానులు ఐక్యమత్యముగా ఉండాలని, ఒకవేళ ఐక్యమత్యముగా ఉండలేనిచో ఒక్కొక్కరు చనిపోవడానికి సిద్ధముగా ఉండండి, ఒక్కొక్కరుగా తమను తామే నాశనం చేసుకునేవారు అవుతారో లేదా ఐక్యమత్యముగా ఉంటూ మీ ఉనికి కాపాడుకుంటారో, సజీవంగా ఉంటారో మీరే నిర్ణయించుకోండి అని హెచ్చరించారు.

ఇప్పటికైన ఈ ముసల్మానులు ఈ విషయాన్ని అర్థం చేసుకోని ఐక్యమత్యముగా ఉన్నచో ఎంత బాగుండునో!


నాతో ఒకరు ఇలా అన్నారు. పరిస్థితులు ఎంతగా దిగజారిపోతున్నాయనగా, ఉమ్రాకు వెళ్ళేవారికి అక్కడికి వెళ్ళి ఫలస్తీన్ లేదా ఇజ్రాయిల్ ల యుద్ధంను గూర్చి ఎలాంటి మాటలు మాట్లాడ వద్దని హెచ్చరిస్తున్నారని తెలిసింది. అక్కడి ప్రభుత్వం వీజాలను జారి చేస్తూ ఇలాంటి హెచ్చరికలు చేస్తుంది. ఒకవేళ ఇదే నిజమైనచో ప్రభుత్వం మరియు ముసల్మానుల నుండి ఇది చాలా పిరికి చర్యగా భావించవలసి ఉంటుంది. ఆః! ఉమ్రా యొక్క ఆరాధనల హక్కును కూడ చెల్లించాలి. ఆ మధ్య కాలంలో ఇలాంటి ప్రాపంచిక విషయాలను మాట్లాడుకోకూడదు. కాని పీడిత ఫలస్తీనీయుల కోసం తప్పకుండా దుఆలు చేయాలి. ఉమ్రాకు వెళ్ళేవారు ప్రత్యేకించి ఈ దుఆలలో వారిని గుర్తుంచుకున్నచో చాలా మంచిది.

ముస్లిం దేశాలు కూడ గొంతు ఎత్తుతున్నాయి. ప్రస్తుత రోజులలో చాలా బలహీనమైన గొంతును వినిపిస్తున్నాయి. ఇంతకంటే ఎక్కువ గొంతును కొందరు ముస్లిమేతరులు, ముస్లిమేతర రాజకీయ నాయకులు, ముస్లిమేతర ప్రభుత్వాలు వినిపిస్తున్నాయి. అల్లాహ్ తాలా ముసల్మానులకు కూడ ధైర్యాన్ని, వివేకాన్ని ప్రసాదించు గాకా!.

యు.ఎన్. ఓ కు చెందిన సెక్రటరీ జనరల్ కూడ చాలా గొప్పగా స్పందించాడు. ప్రస్తుత రోజులలో అతడు కూడ నిజాన్ని నిర్భయముగా మాట్లాడు తున్నాడు. కాని అతని అభిప్రాయానికి ఎలాంటిప్రాధాన్యత లేదని అనిపిస్తుంది. ఈ యుద్ధం ముగిసిన తరువాత లేదా ఈ యుద్దం ఇలాగే విస్తరించినచో లేదా ప్రపంచ యుద్ధంగా మారినచో బహుశా యు.ఎన్.ఓ రద్దుచేయబడుతుంది అని అనిపిస్తుంది. అల్లాహ్ తాలా ప్రపంచీకులకు వివేకాన్ని ప్రసాదించుగాకా!.

ప్రపంచం తన వినాశన సమీపంనకు చేరుకున్నట్లుగా కనిపిస్తుంది. ఈ వినాశనం తరువాత ప్రాణాలతో ఉన్నవారికి అల్లాహ్ తాలా వివేకాన్ని ప్రసాదించు గాకా!. వారు అల్లాహ్ తాలా వైపు మొగ్గును చూపుదురు గాకా!, అతని వైపు పరుగెత్తు కుంటూ వచ్చునట్లు చేయుగాకా!, మొత్తానికి ఈ విషయంలో మనం చాలా శ్రద్ధతో దుఆలు చేయాలి. అల్లాహ్ తాలా ప్రపంచాన్ని కరుణించుగాకా!.

**సమాప్తం**




**(1వపేజి తరువాత తఫ్సీర్)**

ఇక్కడ షైతాన్‌ను గూర్చి అనగా షైతాన్ అంటె ఎవరు? అని కొంత వివరముగా తెలియజేయవలసిన అవసరం ఉన్నట్లుగా అనిపిస్తుంది. షైతాన్ అర్థంను అరబి భాష పరంగా చూసినచో సత్యం నుండి దూరముగా వెళ్ళునట్టి స్వభావికం లేదా చెడు చేస్తూ పోతూ ఉండే స్వభావికం అని గలదు. ఇక ఇబ్లీస్ అనగా నిరాశ నిస్పృహలకు గురి అయ్యే వ్యక్తిత్వం అని అర్థం. నేను చేసిన పరిశోధనల దృష్ట్యా చూసినచో మానవున్ని పరీక్షంచుటకు దేవదూతలకు భిన్నరూపంలో దేవుడు పుట్టించిన స్వభావికాలనే షైతాన్ మరియు ఇబ్లీస్‌లు అంటారు. ఏ విధముగానైతే దేవదూతలు తమ కార్యమును (పరిపూర్ణ స్థాయిలో) పూర్తి చేసుకోనంత వరకు మరణం సంభవించదో అదే విధముగా ఈ షైతాన్‌కు కూడ తన పని తాను పూర్తి చేసుకునేంత వరకు మరణం లభించదు.

హజ్రత్ ఆదమ్ అలైహిస్సలాంకు ప్రత్యర్థిరూపంలో నిలుచున్నదే షైతాన్ మరియు షైతాన్ ప్రతిరూపాలు. కాని ఆదమ్ అలైహిస్సలాం గాథలో పేర్కొనబడిన వివరణలు రెండు భాగాలలో గలవు. ఒక భాగం చెడువైపు స్వభావం మరలడంను సూచించగా రెండవ భాగం దాని నీడలను సూచిస్తుంది. కావున ఆదమ్ అలైహిస్సలాం కాలం నాటి షైతాన్ ఒక విధముగా సజీవంగా ఉన్నది మరొక విధముగా చనిపోయింది. అది సజీవంగా ఉన్నదనడానికి అర్థం ప్రపంచం ఉన్నంత వరకు మానవజాతిలో చెడు కొనసాగుతూనే ఉంటుంది. అది చనిపోయిందనడంలోని అర్థంను చూసినచోఆదమ్ అలైహిస్సలాం గాథలో పేర్కొనబడిన దాని నీలినీడలు ఆ కాలంలోనే అంతరించిపోయాయి. చెడును ప్రోత్సహించునట్టి షైతాన్ పనులకు పుణ్యము, పాప ఫలములు అంటూ ఏమి ఉండవు. ఎందుకనగా ఒక వ్యక్తిని హత్య చేసిన వ్యక్తి ఉరి శిక్షను పొందుతాడు. కాని రెండు పదుల సంఖ్యలోని ప్రజలను మృత్యుఒడిలోకి దించే విధ్యుశక్తికి ఎలాంటి శిక్ష ఉండదు. భూకంపాల పని జనావాసాలను నాశనం చేసి పాడుబడిన ప్రాంతంగా మార్చుడం. రాళ్ళ వర్షం పని రైతుల పంటలను నాశనం చేయడం. తూఫానుల పని నగరాలను ముంచివేయడం. ఇవన్నియు బాధించే పనులే. కాని ఏ ధర్మశాస్త్ర శిక్షపరిదిలోకి ఇవి రావు. ఏ విధముగానైతే దేవదూతల స్థావరం స్వర్గమో అదే విధముగా షైతాన్ మరియు ఇబ్లీస్‌ల స్థావరం కూడ నిస్సందేహముగా నరకమే. కాని దేవదూతలు స్వర్గపు మాధుర్యం నుండి అనుభూతి పొందలేవు. షైతాన్ నరకపు శిక్షలకు బాధ పడదు, అవమానంగా భావించదు. షైతాన్ అగ్ని స్వభావంను కల్గి ఉంటుంది. కావున ఒక నిప్పు రవ్వను దహించునట్టి భట్టిలో వేసినచో అది దు:ఖ పడుతుందా?. దాని స్థానమే అది. కావున షైతాన్‌ను నరకంలో వేయబడుతుంది అనగా దాని అర్థం అది శిక్షించబడుతుందని కాదు. దాని స్థానమునకు దానిని పంపించబడుతుంది. ఒకవేళ దేవదూతలు స్వర్గంలో ఉంటాయి అని పేర్కొన్నచో దాని అర్థం అవి ఏదో పుణ్య కార్యముల వలన ఆ స్థానమునకు చేరుకుంటాయని కాదు. (వాటి స్థావరమే స్వర్గం) అదే విధముగా షైతాన్ కూడ ఏదో శిక్ష వలన నరకానికి పోదు. (దాని స్థావరమే నరకం) కాని దాని నీలి నీడలు మాత్రం అవి వాటి స్థాయికి తగినట్లుగా శిక్షించబడుతాయి. ఎందుకనగా అవి చేయకూడని పనులను చేస్తుంటాయి. శిక్ష అనేది సృష్టి ధర్మమునకు విరుద్ధమైన పనులు చేసినప్పుడు లభించునది మాత్రమే. మానవుడు జన్మ:త పుణ్యకార్యాచరణ కోసం పుట్టించబడ్డాడు. ఈ విషయాన్నే అల్లాహ్ తాలా **వమా ఖలఖ్‌తుల్ జిన్నా వల్ ఇన్‌సా ఇల్లా లియఅబుదూన్** లో తెలిపాడు. కావున ఏ మానవుడైతే మానవసేవా దృక్పథాన్ని మరియు ఆరాధనలను వదిలివేస్తాడో ఆ మానవుడు శిక్షకు అర్హుడు అవుతాడు. అయితే పరీక్షించుటకే చెడు సృష్టించబడింది కావున మానవుడు ఎప్పుడైతే ఆ చెడు నుండి దూరం ఉండుటకు ప్రయత్నించడో అప్పుడే శిక్షకు అర్హుడు అవుతాడు. ఇక్కడ ఒక ప్రశ్న తలెత్తుతుంది. అనగా అలాగైనచో దానిని మరి చెడు అని ఎందుకు అంటారు?. ఇందుకు సమాధానం ఏమిటనగా ఒక వస్తువు చెడ్డది కావడం వేరు విషయం. కాని శిక్షకు అర్హులు కావడం వేరు విషయం. మలాన్ని ఇంటిలో నుండి ఎత్తి పారవేయడం అంటే దానిని శిక్షించడం కాదు. అది అక్కడ ఉండడం మన ఆరోగ్యానికి హానికరం అందుకే ఎత్తిపారవేస్తారు. ఇదే పరిస్థితి షైతాన్ యొక్క చెడు ప్రభావం ది. అది అనారోగ్యము మరియు పాపములకు ప్రతినిధులు. అందుకే వాటిని ఖచ్చితముగా చెడ్డవని పేర్కొంటారు. అయినా కూడ అవి శిక్షించబడవు. ఆః కాని దాని ప్రతినిధులుగా మానవులలో మరియు జిన్నాతులలో కొందరు ఉంటారు. ఇలాంటి చెడు ఆత్మలు, చెడు స్వభావీకం గల వారు చెడు కోసం పుట్టించబడనప్పటికి వారు చెడుకు ఆకర్షితులై ఇతరులకు చెడు మరియు కీడును తలపెడుతుంటారు కావున వారు కూడ వారి వారి స్థాయిల మేరకు షైతాన్‌లు మరియు ఇబ్లీస్‌లుగానే పేర్కొనబడుతారు. శిక్షకు వీరే అసలైన అర్హులు. **(తఫ్సీరే కబీర్, సంపుటి 6, పుట 10-15, ప్రచురణ 2010 ఖాదియాన్)**



بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ

**అహ్మదీ మహిళల బాధ్యతలు మరియు పిల్లల క్రమశిక్షణ.**

సోదరీమణులారా! హక్కుల విషయములో ఇస్లాం స్త్రీ, పురుషులకు సమాన హక్కులు కల్పించెనని మనలోని ప్రతి ఒక్కరికి తెలుసు. హక్కుల విషయమును వీడినచో సంతాన సంస్కరణ విషయము గురించి మనము చర్చించుకొన్నచో సంతానపు ప్రారంభ సంస్కరణ విషయము గురించి స్త్రీ తన సహజ శక్తి, తమ శారీర పరిస్థితుల వలన పురుషుని గురించి చాలా ఎక్కువ బాధ్యత కలిగియున్నది. ఈ కారణము వల్లనే స్త్రీ ఉనికి నిశ్చయముగా జాతి కొరకు చాలా గొప్ప, గర్వ కారణము. ఈ కోణములో ప్రతి విలువలు గల మానవుని పుష్పములు అభిమానముతో తమ తల్లులు, తమ సోదరీమణుల పాదములలో పడవలెను. మన భావి తరాలు అల్లాహ్ తఆలా ఒడిలో ప్రగతి చెంది, యవ్వనమునకు చేరినప్పుడు అల్లాహ్ తఆలా ప్రేమలో మరణించుటకు కూడ వెనుకాడకుండా యుండుటకు వారిని బాల్యము నుండే సంస్కరించు కర్తవ్యము అహ్మదీయ తల్లులమైన మనపై గలదు. దైవ ప్రేమ మన సంతానములో ఏర్పడుటకు అన్నిటికంటే ముఖ్యమైన విషయము నమాజ్ అనగా సామూహిక నమాజ్ సలుపుటయే. కనుక మనము మన పిల్లలలో బాల్యము నుండే నమాజ్ ఉత్సాహము, నమాజ్ సలుపు తియ్యదనము చూపించవలెను. వారిని బాల్యము నుండే మనము అల్లాహ్ తఆలా తో జోడించవలెను. బాల్యము నుండే అల్లాహ్ తఆలా ప్రేమ వారిలో పుట్టించవలెను. ఇందుకు మన బాలుడు మాటలను అర్థము చేసుకునే వయసుకు చేరినప్పుడు ఈ వస్తువు నీకు అల్లాహ్ తఆలా బహుకరించెనని వారికి చెప్పుట ఎంతో ముఖ్యము.

నమాజ్ సలుపు ఆదేశమిచ్చుచు మన యజమాని హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు ఆదేశించిరి.

"హజ్రత్ అబూహురైరహ్ రజియల్లాహు అన్హు కథనము ప్రకారము ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ప్రళయ దినమున అన్నిటి కంటే ముందు నమాజ్ గురించి మానవులతో ప్రశ్నోత్తరాలు జరుగును. ఇవన్ని మంచిగున్నచో అతడు సఫలుడై అతడు మోక్షము పొందును. ఈ లెక్క చెడిపోయినచో అతడు విఫలుడై నష్టమునకు గురగును. అతని అనివార్య కర్మలలో ఏమైనా తగ్గినచో అల్లాహ్ తఆలా ఇట్లనును. నా దాసుని కొన్ని అదనపు కర్మలు కూడ యున్నవి. వాటిని లెక్కించుము. అదనపు కర్మలున్నచో వాటి ద్వారా అనివార్య కర్మలను పూరించును. ఇదే విధముగా అతని మిగతా కర్మల పరిశీలన జరుగును."
(బుఖారి కితాబ్ మవాఖీతుస్సలాత్)

నమాజ్ ప్రాముఖ్యత, పిల్లలకు బాల్యము నుండే నమాజ్ అలవాటు వేయుట గురించి హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు ఇట్లనిరి.

"మిగతా అన్ని విషయములు పిల్లలకు నేర్పుతారు. కాని ధార్మిక విషయము గురించి చెప్పబడినచో ఇప్పుడే ఏమవసరము, పెద్దగై నేర్చుకొనునని అంటారు. ఇది చాలా ఘోర తప్పిదము. బాలునికి ఇంకా మంచి చెడు తెలియకముందే, ఇప్పుడే చదువుటకు పంపకూడదని వైద్యులు సూచించినా తల్లిదండ్రులు అతన్ని పాఠశాలకు పంపుతారు....ఆలోచనా వయసుకు చేరకముందు కూడ బాలుని మొదడులో కొన్ని విషయములు నాటుకుపోవాలని వారు కోరుకుంటారు. కాని నమాజ్ గురించి మాత్రము బాలుడు యుక్త వయసుకు చేరినప్పుడు నేర్చుకుంటాడు, ఇంకా బాలుడే కదా అని అంటారు. నమాజ్ కొరకు బాలున్ని నిద్రలేపమని అన్నచో బాలుని నిద్ర చెడిపోవునని అంటారు. కాని పరీక్ష కొరకు ఉదయం పర్యవేక్షకుడు వచ్చుచున్నచో రాత్రంత జాగారము చేయిస్తారు. పర్యవేక్షకుని వద్దకు వెళ్ళుటకు ఎంతో వ్యాకులత చూపుతారు. కాని అల్లాహ్ తఆలా వద్దకు పంపుటకు నిద్రలేపాలని ఆలోచించరు. వాస్తవానికి బాలునికి బాల్యములో ధర్మము నేర్పించవలెను. బాల్యములో ధర్మము నేర్పించనివారి పిల్లలు పెద్దగైన తరువాత కూడ ధర్మము నేర్చుకోరు. కాని ఇబ్బంది ఏమనగా ప్రపంచ పనులకు సూచించబడిన యుక్త వయసు ధర్మము కొరకు సూచించరు. బాల్యములో పిల్లవాడు వస్తువులను చెడగొట్టినచో అతన్ని కోప్పబడుతారు. కాని అల్లాహ్ తఆలా ధర్మమును చెడగొట్టినచో ఏమియును అనరు. ధర్మము నేర్చుకొను వయసు బాల్యమని తల్లిదండ్రులు అర్థము చేసుకోనంత వరకు, మా ప్రభావము బాల్యము నుండే పిల్లలపై పడునని తల్లిదండ్రులు అర్థము చేసుకోనంత వరకు పిల్లలు ధార్మికులు కాలేరు. స్త్రీలు కూడ పురుషుల ఆలోచన ప్రకారము నడవనంత వరకు పిల్లలు ధార్మికులు కాలేరు. ఎందుకనగా పురుషులు ఎల్లప్పుడు పిల్లలతో యుండలేరు. పిల్లలు ఎక్కువగా తల్లులతోనే యుంటారు. ధార్మికురాలైన తల్లులు కూడ పిల్లలకు ధార్మికత నేర్పడం లేదని మనము చూడవచ్చును. నమాజ్‌కు వేళైనప్పుడు బాలుడు నిద్రించుచున్నచో ఇంకా నిద్రించనివ్వమని అంటారు. పిల్లల సంస్కరణ బాల్యము నుండే చేయాలని తల్లులు అర్థము చేసుకోనంత వరకు సఫలము లభించనే లభించదు. కావున మొదటి ఉపదేశమేమనగా పిల్లల సంస్కరణ బాల్యము నుండే చేపట్టగలరు. బాల్యములోనే వారికి ధార్మికతను నేర్పగలరు. తద్వారా వారు ధర్మమును పాటించువారగుదురు."

(అల్ ఇజ్‌హార్ లిజవాతిల్ ఖిమారి పుట 127, 128)

మన ప్రియ ఇమామ్ హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఈ విషయము గురించి మనకు సూచించుచు ఇట్లనిరి.

"ఈ కాలములో శ్రమించే తల్లులు తమ పిల్లలతో ఐదు లేదా ఐదున్నర సంవత్సర వయసులోనే పవిత్ర ఖుర్‌ఆన్ పూర్తిగా చదివించుచున్నారు. పిల్లలను మూడు లేదా మూడున్నర సంవత్సర వయసులోనే పాఠశాలకు పంపాలని అధిక తల్లులు కోరుకుంటారు. పంపుతారు కూడ. పిల్లలు ఈ వయసులో వాక్యములు కూడ జోడించగలరు. వ్రాయగలరు. కాని నమాజ్, ఖుర్‌ఆన్ నేర్పాలని, చదివించాలని చెప్పినచో ఇంకా పిల్లవాడే అని అంటారు. హదీసులో హిషామ్ బిన్ సాద్‌తో ఇట్లు కథనము గలదు. వారు హమాద్ బిన్ అబ్దుల్లాహ్ బిన్ ఖబీర్ గారింటికి వెళ్లిరి. బాలుడు నమాజ్ చదవడం ఎప్పుడు మొదలు పెట్టాలని అడిగిరి. వారిట్లనిరి. ఒక వ్యక్తి హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఈ విషయము ప్రశ్నించెను. అప్పుడు హుజూర్ ఇట్లనిరి. బాలుడు కుడి హస్తము ఎడమ హస్తములో తేడాను గుర్తించడం మొదలు పెట్టినప్పుడు అతనికి నమాజ్ గురించి ఆదేశించగలరు."

(సునన్ అబూదావూద్ కితాబుస్సలాత్)

నమాజులు సలుపుట గురించి ఒక అహ్మదీ తల్లి కర్తవ్యములను సూచించు హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి.

"అల్లాహ్ తఆలా ఐదు పూటల నమాజ్‌ను విధించెను. వాటిని తగిన రీతిలో సలుపవలెను. తమ పిల్లలు నమాజ్ చేయుచున్నారా లేదా అని వారిని పర్యవేక్షించగలరు. తల్లిదండ్రులు నమాజ్ చదువుచున్నచో పిల్లలు వారంతట వారే దీనిని అలవర్చుకొందురు. ఏది ఏమైనప్పటికి హదీసులో వచ్చినట్లు స్త్రీలు తమ భర్త గృహాలకు పర్యవేక్షకులు. ఇంట్లో గల ధనము, సామాగ్రితో పాటు తన భర్త సంతానమును పర్యవేక్షించుట, రక్షించుట కూడ వారి పెద్ద బాధ్యత. వారి సంతానమును, తన సంతానమును అల్లాహ్ తఆలా సాన్నిహిత్యము పొందుటట్లు తీర్చిదిద్దవలెను. పిల్లలను గమనించుచుండవలెను. గృహములో ఏడు సంవత్సరముల వయసు నుండి నమాజ్ సలుపు అలవాటు పిల్లలకు వేయవలెను. పది సంవత్సరములకు చేరినచో వారు నమాజ్ చేయాలని బాధ్యులుగా చేయవలెను. పిల్లలు నమాజ్‌కు అలవాటు పడినచో వారు ఇతర అనేక దుష్టత్వముల నుండి దూరముండు అనుగ్రహము పొందగలరు. పెద్దగైన తరువాత పాఠశాలలు, కళాశాలలకు వెళ్లి, విశ్వవిద్యాలయములకు వెళ్లి, మిత్రులతో కలిసి కూర్చొని యుక్తవయసులో కొన్ని అసభ్య మాటలు లేదా వృధా, అనవసర విషయములను నేర్చుకుంటారు. ఇందుకే పిల్లలను సంస్కరించు అత్యంత గొప్ప బాధ్యత తల్లిపైనే గలదు.

నమాజ్ సలుపువారు దుష్టత్వములలో పడరని మనకు అల్లాహ్ తఆలా తెలిపెను. ఒక చోట అతడిట్లనెను.

اِنَّ الصَّلٰوۃَ تَنۡہٰی عَنِ الۡفَحۡشَآءِ وَالۡمُنۡکَرِ (العنکبوت:46) (అల్ అన్కబూత్:46)

అనగా నిశ్చయముగా నమాజ్ అన్ని సిగ్గుమాలిన, ఇష్టము లేని విషయముల నుండి నివారించును.

హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి.

"మా పిల్లలు హద్దులు దాటుచున్నారు, సమాజముతో వారు ప్రభావితమగుచున్నారని నాతో భేటి అగుటకు వచ్చినప్పుడు తల్లులు ఫిర్యాదు చేస్తుంటారు. తల్లిదండ్రులు స్వయముగా తమ విశ్వాసములను దృఢపరచుకున్నచో, అల్లాహ్ తఆలా ఆదేశములను పూర్తిగా పాటించినచో, ప్రార్థన వైపు దృష్టి సారించినచో పిల్లలకు కూడ ఇది అలవాటగును. బాల్యము నుండే ఆప్యాయతతో ప్రార్థన చేయవలెను, నమాజ్ చదవాలని చెప్పినచో అల్లాహ్ తఆలా తరపున లభించు మార్గదర్శనము, ఆదేశమును పాటించు శుభము వలన పిల్లలు ఎన్నడు చేయిదాటి పోయేవారు కాదు. వయసు పెరిగిన కొద్ది, తెలివి తేటలు వచ్చిన కొద్ది, ఆలోచనా శక్తి పొందిన కొద్ది విశ్వాసములో ప్రగతి చెందేవారు. కావున మన సంతానమును రక్షించుకొనుటకు, తమను తాము రక్షించుకొనుటకు అల్లాహ్ తఆలా అనేక పద్ధతులను నేర్పించెను. మనము పాటించనిచో మన పొరపాటే అగును. తుదకు నేను అడిగిన తరువాత చాలా మంది తల్లిదండ్రులు క్రమం తప్పకుండా నమాజులు చదవరని తేలినది. కనుక ఈ విషయము గురించి చింతించగలరు, శ్రద్ధ చూపగలరు. తమను తాము కూడ రక్షించుకోగలరు. తమ సంతానమును కూడ రక్షించగలరు. తమ విశ్వాసమును కూడ రక్షించుకోగలరు. అల్లాహ్ తఆలా ఇష్టమైన దాసులలో చేరుటకు తమ సంతాన విశ్వాసములను కూడ రక్షించుకొనుము.

మేము నమాజులు చదువుతాము, పిల్లలను కూడ సంస్కరించుచున్నామని అయినను ఏ కారణము వలన లేదా నమాజులు చదివినను వారి సంస్కరణ సరిగ్గా జరగలేదో మాకు తెలియదని సాధారణంగా భార్యాభర్తలిద్దరు అంటారు. వాస్తవమేమనగా మన నమాజుల, విశ్వాస గట్టితనపు హక్కును మనము చెల్లించలేదు. కనుక ఇటు వైపు చాలా శ్రద్ధ చూపించవలసిన అవసరము గలదు. కొన్ని సార్లు తల్లిదండ్రులు బాల్యములో అవసరాన్ని మించి కఠినత్వము చూపుతారు. దీని వలన కూడ బాలుడు పెద్దగైన తరువాత చెడిపోవును. సంక్షిప్తముగా చెప్పాలంటే తాము కూడ తమ సంతానమున కూడ నమాజులను అలవర్చుకొనుట చాలా అవసరము. ఇప్పటికి తల్లిదండ్రులు స్వయముగా నమాజులు సలిపినచో పిల్లలు రాను రాను మీ దుఆల వలన సన్మార్గమును అవలంభింతురు. అహ్మదియ్యత్‌ను బాలుడు పాటించినచో లేదా అహ్మదియ్యత్‌ను పాటించిన ప్రతి ఒక్కరు ఇన్ షా అల్లాహ్ తప్పక ఒకప్పుడు పుణ్యములను ఆచరింతురు. విశ్వాసములను దృఢపరచుటకు పుణ్యములలో ముందంజ వేయవలసిన నిబంధన గలదు. పుణ్యములను ఆచరించుటకు అన్నిటికంటే ముఖ్యము అల్లాహ్ తఆలా ఆరాధనే. అతని సంపూర్ణ విధేయత అవసరము. సంపూర్ణ రీతిలో విధేయత వహించినచో సత్యముపై నిలిచేవారగుదురు. ప్రాపంచిక లాభము లేదా ప్రాపంచిక ప్రయోజనములు కలిగించు విషయములు మిమ్ములను అల్లాహ్ తఆలా ఆదేశముల నుండి దూరము చేయవు. ఫలానా చోట తప్పుడు మాటలు మాట్లాడి నేను ప్రాపంచిక లబ్ది పొందాలని మీకెన్నడు ఆలోచన కలుగదు. లేదా ఫలానా స్త్రీ నాతో మంచిగా వ్యవహరించలేదు అందుకే ఆమెను అపనిందకు గురిచేయాలని, ఆమె గురించి తప్పుడు మాటలు వ్యాపింపజేయాలని ఆలోచన రాదు. లేదా అత్తమామలతో కోపము వలన పొరపాటు మాటలు వారికి అంటగట్టాలని భావించరు. లేదా పిల్లల తప్పిదములను దాచుటకు వ్యవస్థ ముందు లేదా చట్టము ముందు తప్పుడు సాక్ష్యము ఇవ్వకూడదు. ఈ విషయములన్నియు ఒకరిలో యున్నచో అతని విశ్వాసము కూడ వృధా అయ్యెను. అందుకే విశ్వాసి కొరకు وَاجْتَنِبُوْا قَوْلَ الزُّوْرِ అనగా అబద్ధము నుండి దూరముండుమను ఆదేశము గలదు. మరల ఇట్లనెను. لَا يَشْهَدُوْنَ الزُّوْرَ అల్లాహ్ తఆలా ప్రత్యేక దాసుల గుర్తింపు ఏమనగా వారు అసత్య సాక్ష్యములు ఇవ్వరు."

(అల్‌ఇజ్‌హార్ లిజవాతిల్ ఖిమారి సంపుటి 1 పుట 176, 178)

సోదరీమణులారా! మహిళల పాత్ర సమాజములో ఎంతో కీలకం. ఒక మహిళ ప్రాథమిక పాత్ర ఆమె గృహము నుండి మొదలగును. ఆమె అక్కడ ఒక భార్య, ఒక తల్లి స్థాయిలో లేదా ఇంకా వివాహము కానిచో భావి తల్లిగా తన పాత్ర పోషించును. సదా నిష్కాపరతను పాటించాలని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మనకు సూచించిరి. మహిళలు ఈ విషయమును అర్థము చేసుకున్నచో, దేవునితో భయపడినచో, నిష్కాపరత మార్గములను అనుసరించినచో సమాజములో వారొక విప్లవము సృష్టించగలరు. ఒక మహిళ తన భర్త గృహానికి పర్యవేక్షకురాలు. భర్త గృహములో లేనప్పుడు తమ పిల్లల సరియైన సంస్కరణ పట్ల అధిక శ్రద్ధ వహించుట ఆమె కర్తవ్యము.

హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి.

"గొప్ప ప్రామాణికమును పొందుటకు అల్లాహ్ తఆలా ఆస్థానములో మోకరిల్లుట, దుఆ చేయుట ఒక ప్రాథమిక ఆయుధమని మన విశ్వాసము. అహ్మదీ తల్లులు ఈ విషయమును అర్థము చేసుకున్నచో భావి తరాలకు ఇది నమ్మకమగును. ఇందుకు అన్నిటి కంటే ముందు మహిళలు తమను ఆదర్శముగా నిలుపుకోవలెను. ఒక గొప్ప ఉదాహరణ స్థాపించుటకు ఐదు పూటల నమాజులు సలుపు వారై యుండుట చాలా కీలకమైన విషయము. అనంతరం మీ పిల్లలు కూడ క్రమం తప్పకుండా నమాజులకు అలవాటు పడినట్లు మీరు శ్రద్ధ చూపవలెను. పిల్లలు ఏడు సంవత్సరముల వయసునకు చేరినప్పుడు నమాజ్ చదవాలని వారిని గట్టిగా ఆదేశించవలెను. ఇదే విధముగా ప్రేమానురాగముతో తమ భర్తలు కూడ నమాజ్ చదివేటట్లు శ్రద్ధ చూపవలెను. మీరు తమ గృహములోని సభ్యులందరిని ఫజర్ నమాజ్ కొరకు నిద్ర లేపవలెను. కొందరు పురుషులు ఈ విషయము వలన అసంతృప్తికి గురి కావచ్చును. నమాజ్ కొరకు నన్ను లేపుటకు మీరెవరని కూడ అనవచ్చును. భయపడవలసిన అవసరం లేదు. భర్త ఉదయం నమాజ్ కొరకు లేచినచో తన భార్యను లేపవలెను, భార్య మొదటగా నిద్ర లేచినచో భర్తను లేపవలెనని అల్లాహ్ తఆలా అతని ప్రవక్త ఆదేశము గలదు. కనుక పురుషులు అసంతృప్తికి గురి కాకూడదు, మహిళలు కూడ భయపడవలసిన అవసరం లేదు." (అల్‌ఇజ్‌హార్ లిజవాతిల్ ఖిమారి సంపుటి 3 పుట 219)

మరో సందర్భమున సయ్యద్నా హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా ఇట్లనిరి.

"నమాజులను రక్షించుకొనుట, పర్యవేక్షించుట మనము, మన సంతానమును పాపముల నుండి, తప్పుడు పనుల నుండి దూరముండుటకు నమ్మకముగా యుండును. మనము క్రమం తప్పకుండా నమాజులు సలిపినచో మేము కూడ క్రమం తప్పకుండా నమాజులు సలుపవలెననే ఆలోచన పిల్లలలో కూడ ఏర్పడును. మన తల్లిదండ్రులు దీనిని రక్షించుకున్నట్లే మనము కూడ దీనిని రక్షించుకోవలెను. మేము క్రమం తప్పకుండా నమాజులు సలుపవలెననే ఈ విషయము ఆ పిల్లల మెదడులో నాటుకుపోయినచో, పాతుకుపోయినచో తల్లిదండ్రులు పిల్లల పట్ల సంతృప్తి చెందగలరు. అన్ని రకాల బహిరంగ అసభ్యత, పాపములు అన్ని వైపులా వ్యాపించిన ఈ పశ్చిమ సమాజములో తమ పిల్లలు కూడ దుష్టత్వమునకు పాల్పడవచ్చుననే చింతన ఎల్లప్పుడు యుండును. దుఆ కొరకు వ్రాస్తారు, అంటుంటారు కూడ. స్వయముగా వారు కూడ ప్రయత్నించుచుందురు. దుఆ కూడ చేస్తారు కావచ్చును.. ఈ పిల్లలను ఈ దుష్టత్వము, పాపముల నుండి రక్షించాలంటే అన్నిటి కంటే ముఖ్యము క్రమం తప్పకుండా నమాజులు సలుపుటయే. ఎందుకనగా ఇప్పుడీ పాపములు, మలినము నుండి రక్షించుటకు ఈ నమాజులు అల్లాహ్ తఆలా వాగ్దానము మేరకు నమ్మకము కలిగించుచున్నవి. అతడిట్లు తెలిపెను. إِنَّ الصَّلٰوةَ تَنْهٰى عَنِ الْفَحْشَآءِ وَالْمُنْكَرِ (అల్‌అన్కబూత్:46) అనగా నమాజ్ పాపములు, సిగ్గుమాలిన విషయముల నుండి నివారించును.

అనగా ఈ నమాజులను రక్షించినందున ఈ నమాజుల ద్వారా అల్లాహ్ తఆలా కూడ నమ్మకము కలిగించెను. ప్రత్యేకంగా నా వద్దకు వచ్చినందున ఇప్పుడిది నా బాధ్యత అయ్యెను. నేను కూడ ఈ ప్రాపంచిక మలినములు, సిగ్గుమాలిన విషయముల నుండి రక్షింతును. వారిని సత్కర్మలకు అలవర్చుతును, ధర్మనిష్కాపరతపై స్థాపింతును." (అల్ ఇజ్‌హార్ లిజవాతిల్ ఖిమారి సంపుటి 3 పుట 252)

అహ్మదీ మహిళలమైన మనందరిని ఉద్దేశించి మన ప్రియమైన హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా మరో సందర్భమున ఇట్లనిరి.

"జమాఅత్‌లో ఒక పెద్ద భాగముగా స్త్రీలున్నారు. కనుక తమ ప్రార్థనలు, సత్కర్మలు, సంతాన సంస్కరణ ద్వారా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంతో చేసిన ప్రతిజ్ఞనను నెరవేర్చుచు జమాఅత్ అభివృద్ధి, మంచి పేరుకు కారకులు కాగలరు. అల్లాహ్ తఆలా ఆదేశముల పేరున ఉపదేశము చేయబడినప్పుడు దానిని సదా మంచిగా వినగలరు. తరువాత వచ్చే వారు మొదటివారి వలె తమ కర్మలను మార్చుకున్నప్పుడే మొదటివారితో కలిసిపోవుదురను శుభవార్తతో లబ్ది పొందుదురు. మగ అనుచరులు, ఆడ అనుచరులను అనుసరించవలెను. కూర్చో అను పిలుపు వినగానే మస్జిద్ బయటనే కూర్చొని ఈ ఆదేశము అందరి కొరకు కావచ్చును, జీవితము నమ్మదగినది కాదు అనుకోకుండా నేనీ క్షణంలో మరణించినచో అవిధేయుడిగా మరణింతునని భావించి పాక్కుంటూ రావడం మొదలు పెట్టెను ఒక అనుచరుడు.

ప్రార్థన విషయమునకు వచ్చినచో స్త్రీలు కూడ పురుషుల కంటే వెనుక యుండేవారు కాదు. ప్రాణ త్యాగ సమయము వచ్చినప్పుడు స్త్రీలు తమ పిల్లల ప్రాణాలను సమర్పించిరి. నేడు కూడ అటువంటి స్త్రీలున్నారు. త్యాగము చేయుటకు తమ పిల్లల కానుకలు సమర్పించిన స్త్రీలు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం జమాఅత్‌లో కూడ యున్నారు. కనుక ఏదేని ఆదేశమివ్వబడినప్పుడు మీరు కూడ ఎలాంటి సాకులు వెతకకుండా, వక్రభాష్యము చెప్పకుండా అందిన ఆదేశము ప్రకారము నడుచుకోగలరు. అప్పుడే సంపూర్ణ విధేయులనబడుదురు. అప్పుడే చింతిన గలవారనబడుదురు. ఏదో ఒక్క ఆదేశమును పాటించనందున అవిధేయులలో గణింపబడకుండా యుందురు గాక!"

(అల్ ఇజ్‌హార్ లిజవాతిల్ ఖిమారి సంపుటి 3 పుట 98)

మరో సందర్భమున మన ప్రియమైన అధినేత హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి.

"ఏ వంశములలో తల్లులు పుణ్యస్త్రురాలుగా యున్నారో, క్రమం తప్పకుండా నమాజులు సలుపుతారో, జమాఅత్ వ్యవస్థకు విధేయులుగా యున్నారో, సభలు, సమావేశములలో క్రమం తప్పకుండా హాజరవుతారో, అన్ని రకాల సంస్కరణ కార్యక్రమాలలో తమ పనులను వీడి భాగస్వాములౌతారో, జమాఅత్ వ్యవస్థ పట్ల సంపూర్ణ విధేయత వహిస్తారో, అన్నిటిని మించి తమ పిల్లల కొరకు దుఆలు చేస్తారో ఇటువంటి గృహముల పిల్లలు సహజంగానే ధర్మము వైపు ఆసక్తి కలిగియుంటారు. తల్లిదండ్రుల పట్ల కూడ విధేయులై యుంటారు. కనుక తల్లిదండ్రులు స్వయముగా తమ పిల్లల కొరకు ఆదర్శులుగా యుండుట ఎంతో ముఖ్యమైన విషయము." (అల్ ఇజ్‌హార్ లివజాతిల్ ఖిమారి సంపుటి 3 పుట 3)

అమ్మాజాన్ సంస్కరణ పద్ధతిని తెలుపుచు సయ్యిద్నా హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి.


"హజ్రత్ ఉమ్ముల్ మొమినీన్ సయ్యిదహ్ నుస్రత్ జహాం బేగం రజియల్లాహు అన్‌హా గారు తమ పిల్లలను ఎలా సంస్కరించేవారు. ఈ విషయము గురించి వారి కుమార్తె సయ్యిదహ్ నవాబ్ ముబారకహ్ బేగం రజియల్లాహు అన్‌హా గారు ఇట్లనిరి. ఈ వయసునకు చేరినను, ప్రత్యేక సాధారణ పుస్తక పఠనము చేసిన తరువాత కూడ నియమములకు అనుగుణమైన సంస్కరణ, శిక్షణ తల్లి గారి వద్ద తప్ప మరెక్కడా నేను పొందలేదు. ఉర్దు చదడం నేర్చుకున్నారు తప్ప వారు పాఠశాలలో విద్యాభ్యాసం చేయలేదు. ప్రవర్తనలు, సంస్కరణ గురించి వారి నియమ నిబంధనలను చూచి అల్లాహ్ తఆలా ప్రత్యేక శుభము, అల్లాహ్ మసీహ్ శిక్షణ అని భావించక తప్ప మరేమి అనలేము. బాలునిపై గట్టి నమ్మకము, విశ్వాసమును వ్యక్తపరచి తల్లిదండ్రుల నమ్మకమును వమ్ము చేయకూడదనే భావన కల్పించుట వారి శిక్షణలో ఒక పెద్ద నియమము. అనంతరం అబద్ధము పట్ల ద్వేషము, పౌరుషము, అభిమానము గురించి ఉత్తమ పాఠము నేర్పించేవారు. చెప్పినది వినేటట్లు పిల్లలను అలవర్చుము. అనంతరం పిల్లలు పొరపాటు చేసినా ఇబ్బంది లేదని మాతో కూడ వారెల్లప్పుడు అనేవారు. ఎప్పుడు నివారించినా అతడు వినును సంస్కరణ సంభవించును. చెప్పినది వినే అలవాటు ఒక్కసారి పడినచో సంస్కరణ ఆశ ఎప్పుడైనా యుండును. ఇదే వారు మాకు నేర్పించి యుండిరి. తల్లిదండ్రులు లేకున్నా మేము వారి అభీష్టమునకు విరుద్ధముగా ఏదైనా చేసే విషయమును మేము ఊహించలేము. నా పిల్లలు అబద్ధమాడరని హజ్రత్ ఉమ్ముల్ ముమినీన్ ఎల్లప్పుడు అనేవారు. ఈ నమ్మకమే మమ్ములను అబద్ధము నుండి దూరముంచడమే కాక ద్వేషము కలిగేలా చేసేది. వారు కఠినత్వము చూపిన సందర్భము నాకు గుర్తు లేదు. అయినను వారి ప్రత్యేక భయము యుండేది. ప్రపంచ సామాన్య నియమమునకు విరుద్ధముగా మేము వారి కంటే ఎక్కువ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో అభయంగా యుండేవారము. అనగా తల్లి కంటే ఎక్కువ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో నిర్భయంగా యుండేవారు. తల్లి గారు హుజూర్‌ను అధికంగా అభిమానించే, గౌరవించే విధమును చూచి మా హృదయములో హుజూర్ ప్రేమాభిమానము మరింత పెరిగేది. పిల్లల సంస్కరణ గురించి మరో ముఖ్యమైన వారిట్లు బోధించేవారు. మొదటి సంతాన శిక్షణపై పూర్తి శ్రద్ధ చూపగలరు. తరువాతి పిల్లలు అతన్ని చూచి వారంతట వారే సన్మార్గములో యుందురు. ఈ నిబంధనలను పాటించినచో పిల్లల భవిష్యత్తు నిజంగానే ఉజ్వలమగును."

(సీరత్ ఉమ్ముల్ ముమినీన్ నుస్రత్ జహాం బేగం పుట 393-396)(అల్ ఇజ్‌హార్ లిజవాతిల్ ఖిమారి సంపుటి 3 పుట 24,25)

ఇంకా ఇట్లనిరి. "కనుక ఈ విధముగా అహ్మదీ స్త్రీ బాధ్యత ఎంతో ముఖ్యమైనది. ఎందుకనగా అహ్మదియ్యత్ భావి తరం మీ ఒడిలో సంరక్షణ పొందుచున్నది లేదా పొందును. ఈ స్థాయిని అర్థము చేసుకొనుటకు అల్లాహ్ తఆలా మిమ్ములను అనుగ్రహించుగాక! తద్వారా మీరు మీ సంతానము ఆట పాటలలో నిమగ్నమై ప్రవక్తను ఒంటరిగా విడిచిన వారిలో మీరు చేరకుందురు గాక! అల్లాహ్ తఆలా తెలిపిన విధముగా ఆట పాటలు, తుచ్ఛ కోరికల కంటే ఉత్తమమైన వ్యాపారములో మీరు సదా నిమగ్నమైయుందురు గాక! దీని ద్వారనే మీరు ఇహలోకములోనే కాక పరలోకములో కూడ స్వర్గమును పొందగలరు. ఈ ఆలోచన ప్రతి అహ్మదీకి కలుగవలెను. అహ్మదీ స్త్రీలకు నేను ప్రత్యేకంగా ఎందుకు చెప్పుచున్నాననగా మీరు మీ ఉనికి వరకు మాత్రమే కాక భావి తరాలకు మీరు బాధ్యులు. భర్తల గృహములకు పర్యవేక్షకులుగా అయినందున మీరు కేవలం తమ అందమును దాచుకొనడమే కాక వాటిని రక్షించుకునేవారే కాక భవిష్యత్తులో తల్లిదండ్రుల పాత్ర పోషింతురు. మీరు అవలంభించిన పద్ధతి, మీరు జీవించిన విధానాన్నే వారు కూడ అవలంభింతురు. కనుక మీరు భావితరాల భవిష్యత్తుకు బాధ్యులు."(అల్ ఇజ్‌హార్ లిజవాతిల్ ఖిమారి సంపుటి 3 పుట 289,290)

ఒక అహ్మదీ మహిళ అందమైన స్థాయి, ప్రభావితము చేసే వ్యక్తిత్వము గురించి మన ప్రియమైన అధినేత హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి.

"ఇస్లాం వర్ణించిన మహిళ అందమైన చిత్రమిది. దీని ద్వారా పరిపక్వత కలిగిన గౌరవనీయ వ్యక్తిత్వము కనిపించును. ఆమె సతీమణిగా యున్నప్పుడు తన భర్త గృహాన్ని రక్షించును, భర్త ఇంటికి చేరుకున్నప్పుడు ఇద్దరు తమ పిల్లలతో ఒక చిన్న పాటి స్వర్గపు ఆనందము పొందుతారు. ఆమె తల్లిగా యున్నప్పుడు బాలుడు తనను తాను ఆమె ఒడిలో సురక్షితముగా భావించుచుండును. బాలునికి


Love for All Hatred for None
99493-56387
Prop:Muhammad Saleem
MASROOR HOTEL
TEA,TIFFIN,MEALS,CHICKEN-BIRYANI,FAST-FOOD AVAILABLE HERE
Near Naidu Petrol Pump, Khammam Rd. Warangal (Telengana)
Mohammad Saleem (Naib Ameer Zila Jamat Ahmadiyya Warangal (Telengana)

**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**
**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**
**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలవు).**

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక
Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA

POSTAL REG NO GDP-38/2023-2025, Vol. 9 Thursday, 07 - MAR - 2024 Issue No - 10

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.600/- (Per Issue: 12/- ) (WEIGHT: 20-50, grms / issue)

శిక్షణనిచ్చినప్పుడు బాలుని మెదడులో ఎన్నడు తప్పు చేయని, ఆమె పాదముల క్రింద స్వర్గము యున్న దైవదూత ఆలోచన ఏర్పడును. నేను వారిని ఆనుసరించాలి అనే ఆలోచనే కలుగును. ఆమె కోడలుగా యున్నప్పుడు కుమారుల కంటే ఎక్కువ అత్తమామలకు సేవకురాలగును. ఆమె అత్తగా యున్నప్పుడు కుమార్తెల కంటే ఎక్కువ కోడళ్లను ప్రేమించును. ఇస్లాం బోధన తరువాత స్త్రీ పోషించే పాత్రల గురించి ఈ విధముగా వివిధ బంధుత్వములను గణించుచు ఒక అందమైన భావన కల్పించుకుంటూ పోగలరు. అప్పుడు ఇటువంటి స్త్రీల మాటలు తూటల వలె పేలును. సమాజములో వాటి మెరుపు కూడ కనిపించును."(జల్సా సాలానా జర్మని 2003 సందర్భమున స్త్రీలతో ఉపన్యాసము)(అల్ ఇజ్‌హార్ లిజవాతిల్ ఖిమారి సంపుటి 3 పుట 33)

మరో సందర్భమున ప్రియమైన నాయకులు అహ్మదీ తల్లులనుద్దేశించి ఇట్లనిరి. "ఓ అహ్మదీ తల్లులారా! అదృష్టవంతులైన తల్లులారా! ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశమును పాటించుచు మీరు ఈ కాలపు ఇమామ్‌ను గుర్తించినారు, అతని విధేయురాలైరి, ప్రపంచ వ్యతిరేకతను ఎదుర్కొనిరి. మేము సదా ధర్మమునకు ప్రపంచముపై ప్రాధాన్యనిస్తామని ప్రతిజ్ఞ చేసిరి. కనుక మనమీ ప్రతిజ్ఞ నుండి దురమగుచున్నామా అని ఆత్మ పరిశీలన చేసుకోగలరు. ధర్మమునకు ప్రపంచముపై ప్రాధాన్యతనిచ్చే విషయములో మనము మన ఉనికి వరకు మాత్రమే పరిమితము కాలేదు కదా! మనము దీనిని ముందుకు కొనసాగించుచున్నామా! ఈ ప్రతిజ్ఞను మనము భావి తరాలలో మార్చినామా! మన ఒడిలో పెరుగుచున్న సంతానము దయామయుని దాసులు, సత్యవంతులలో పరిగణించే అర్హత పొందెనా? అల్లాహ్ తఆలా మనకు అప్పగించిన న్యాసము అనగా అల్లాహ్ తఆలా మన గర్భము నుండి పుట్టించిన న్యాసమును ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సమాజములో చేర్చి అల్లాహ్ తఆలా ఆస్థానములో బహుకరించే విధముగా సంస్కరించినామా! మనము మన పిల్లలు ఉత్తమోత్తమ సమాజముగా కీర్తించబడే అర్హత పొందినామా? సమాధానము అవునని వచ్చినచో శుభాకాంక్షలు. లేనిచో ఇవన్ని పొందుటకు మీరు తమను తాము సంస్కరించుకోవలెను. అవసరమున్న చోట తమ భర్తలకు కూడ ధర్మము వైపు సూచించుటకు ప్రయత్నించవలెను. తమ గృహములను పవిత్ర వాతావరణములో మార్చగలరు. భార్యాభర్తల ప్రవర్తన తమ గృహములలో పుణ్య, పవిత్ర వాతావరణము కల్పించవలెను. ఈ రకంగా ప్రతి అహ్మదీ గృహము ఒక పుణ్య, పవిత్ర సమాజమును సృష్టించవలెను. తద్వారా పుట్టే బాలుడు పెరిగిన తరువాత పుణ్యులలో చేరవలెను. కనుక తమ స్థాయి, స్థానమును గుర్తించుము. ఒక అహ్మదీ స్త్రీ సమాజములో యున్న సాధారణ స్త్రీ వలె కాదు. స్వర్గము మీ పాదముల క్రింద యున్నదని అల్లాహ్ ప్రవక్త శుభవార్తనిచ్చిన తల్లులు మీరు. తన సంతానము ఇహపరలోక స్వర్గములకు వారసులు కాకూడదని ఎవరు కోరకోరు. కనుక ఒక నూతన సంకల్పముతో, దుఆ చేయుచు తమ పిల్లల సంస్కరణ వైపు దృష్టి సారించుము. అల్లాహ్ పవిత్ర ప్రవక్త, పవిత్ర మసీహ్ దుఆలు మీకు తోడుగా యున్నందుకు మీరు అదృష్టవంతులు. ఓ అల్లాహ్ నీవు మాకు సహకరించుము. మా సంతానమును కూడ ఇస్లాంపై కొనసాగించుము. మీరందరు తమ సంతానమును సరియైన రీతిలో సంస్కరించుచు వారి హక్కులు చెల్లించువారగుదురు గాక!"
(జల్సా సాలానా ఇంగ్లాండ్ 2003 సందర్భమున స్త్రీలతో ఉపన్యాసము)(అల్ ఇజ్‌హార్ లిజవాతిల్ ఖిమారి సంపుటి 3 పుట 25)

ముగింపులో అహ్మదీ తల్లులకు హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎమ్.ఏ.రజియల్లాహు అన్‌హు గారందించిన ఉద్వేగభరిత ఒక సందేశమును నేను వినిపించెదను. వారిట్లనిరి.

"ఓ అహ్మదీ తల్లులారా! మీపై ఒక గొప్ప బాధ్యత మోపబడెను. నేటి బాలలు రేపటి యువకులైన జాతి చిన్నారులు మీ ఒడులలో పెరుగుచున్నారు. నేటి కుమారులు రేపటి తండ్రులు. నేటి విధేయులు రేపటి ఆధికారులు. నేటి పౌరులు రేపటి పాలకులు. అతి త్వరలో వారి చేతిలో జమాఅత్ పగ్గాలు అందించబడును. కావున తమ సున్నితమైన బాధ్యతను గుర్తించుము. మార్గదర్శక ఆకాశములో నక్షత్రములై ప్రకాశించే విధముగా మీరు తమ పిల్లల జీవితమును చక్కదిద్దుము. బహుశా మీరు కూడ తమ విలువను గుర్తించలేరు. కాని మీ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మీ విలువను గుర్తించెను. మిమ్ములను తమకిష్టమైన వారిగా పేర్కొనెను. కావున ఈ గొప్ప వరమును గౌరవించుము. మీరు దేవుని ప్రియునికి ప్రియమైనవారు. అల్లాహ్ మీ భుజస్కంధాలపై వేసిన బాధ్యతను గుర్తించుము. ఈ బాధ్యత చాలా గొప్పది. కాని ఈ మార్గములో అడుగడుగున అల్లాహ్ తఆలా శుభము, కరుణ మీకందునని గుర్తుంచుకొనుము. అతని ప్రవక్త, అతని మసీహ్ పవిత్ర దుఆలు మీ వెంట పయనించును. ఓ మా సృష్టికర్త, మా అల్లాహ్! ఓ మా ఆకాశ యజమాని! బలహీనమైన మా పడవల శక్తివంతమైన అల్లాహ్! తాను తన సంతానమును ఒక పవిత్ర న్యాసముగా భావించుచు దాని విద్యాబోధనను నీ ప్రసన్నత, ఇస్లాం అహ్మదియ్యత్ ప్రగతికి ఉపయోగపడే విధముగా స్ఫూర్తి కలిగించుటకు అనుగ్రహించుము. తమ సత్యవంతులైన తల్లుల ఆదర్శములను ఒక సత్యవంతుని, తెలివితేటలు గల వ్యక్తి వలె స్వీకరించుటకు అనుగ్రహించుము."
(అచ్ఛీ మాయెఁ పుట 20)

మనము మా సంతానము సదా అల్లాహ్ తఆలా ఆదేశములను పాటించే విధముగా అల్లాహ్ తఆలా మనందరిని అనుగ్రహించుగాక! మన కర్మలు, సంస్కరణ వలన మా ఒడులలో పెరుగుచున్న ప్రతి బాలుడు అహ్మదియ్యత్‌లో ప్రకాశవంతమైన నక్షత్రమై మనకు ఆత్మ శాంతి, జమాఅత్‌నకు ఆత్మశాంతి కలుగుటకు కారకుడగుగాక! జమాఅత్ సంస్కరణ లేమి వలన వర్తమాన ఖలీఫాకు కలిగే ఇబ్బందిని మన సత్కర్మలు దూరము చేయుగాక! మనలోని ప్రతి ఒక్కరు వర్తమాన ఖలీఫాకు ప్రత్యక్ష సహకారిగా అగును గాక! ఇందుకు అల్లాహ్ తఆలా మనందరిని అనుగ్రహించుగాక!

ఆమీన్.

హజ్రత్ సొహెల్ బిన్ సఅది రజియల్లాహ్ అన్‌హు ఇలా ఉల్లేఖించారు. వారు ఇలా తెలిపారు. ఒక మహిళ బుర్దాను తీసుకొని వచ్చింది. బుర్దా అంటే ఏమిటో మీకు తెలుసా? అని మరల అడిగారు. ఆందుకు తెలుసు, అది అంచుకల్గిన దుప్పటి అని సమాధానం ఇచ్చారు. ఆ మహిళ ఇలా విన్నవించు కున్నది. ఓ రసూలుల్లాహ్! నేను ఈ దుప్పటిని మీకు బహూక రించడం కోసం నా చేతులతో తయారు చేశాను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ దుప్పటిని తీసుకున్నారు. హుజూర్ (స)కు ఆ దుప్పటి అవసర ముండెను. ఆ తరువాత హుజూర్ (స) ఆ దుప్పటిని తమ ఒంటిపై వేసుకొని మా వద్దకు బయటికి వచ్చారు. ప్రజలలో నుండి ఒక వ్యక్తి ముందుకు వచ్చి ఓ రసూలుల్లాహ్ ! ఆ దుప్పటిని నాకు ఇవ్వండి. నేను దానిని వాడుకుంటాను అని యాచించాడు. అందుకు హుజూర్ (స) సరే అని అన్నారు. ఆ తరువాత కొంత సమయం హుజూర్ (స)సమావేశంలో కూర్చున్నారు. మరల ఇంట్లోకి వెళ్ళి ఆ దుప్పటిని మడత వేసి ఆ వ్యక్తికి ఇచ్చారు. ప్రజలు అతనితో నీవు చేసిన పని ఏమి బాగాలేదు , హుజూర్ (స) ఏదియు కాదని అనరనే విషయం నీకు తెలిసి కూడ నీవు ఎందుకు అడిగావు అని మంద లించారు. అందుకు ఆ వ్యక్తి 'దేవుని ప్రమాణం! నేను మరణించినచో నా శవ వస్త్రం కోసమని దానిని యాచించాను అని సమాధానం ఇచ్చాడు. హజ్రత్ సొహెల్ రజి ఇలా అన్నారు. ఆ దుప్పటియే ఆ వ్యక్తికి శవ వస్త్రంగా ధరింపజేశారు.

(బుఖారి కితాబుల్ బుయూఉ సంపుటి4, ప్రచురణ 2008).

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz